లింగవివక్షతకు ఇక ముగింపు పలుకుదాం

ద్వాక్రా మహిళల ఆధ్వర్యంలో ర్యాలీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ద్వాక్రా మహిళల ఆధ్వర్యంలో లింగ వివక్షత పక్షోత్సవాల్లో భాగంగా లింగ వివక్షతకు ఇక ముగింపు పలుకుదాం అంటూ గురువారం ర్యాలీ నిర్వహించారు. అందులో భాగంగా ద్వాక్రా మహిళలు 9వ వార్డు కౌన్సిలర్ దేరంగుల వెంకట లక్షుమ్మ సారథ్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆడ, మగ తేడాలు వద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మెప్మా సీఓ విమల మాట్లాడుతూ లింగవివక్షత రహిత సమాజాన్ని నిర్మించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. లింగవివక్షత నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. మహిళలు పురుషులతో సమానమని ఈ విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పీలు, ద్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

అమరజీవి ప్రాణత్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాల ర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు మహోన్నత మూర్తి అని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరి కొనియాడారు. కడప నగరంలోని జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పొట్టిశ్రీరా ములు 70వ వర్ధంతిని పురస్కరించుకొని టిడిపి నేతలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వికాస్ హరి తెలుగు బాష మాట్లాడే వారందరికీ ప్రత్యేక రాష్ట్రం కావాలని 56 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు ప్రాణాలర్పించిన అమరజీవి తెలుగుజాతి ఉన్నంతవరకు చిరస్థాయిగా నిలిచిపోతారు న్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసమే కాక స్వాతంత్ర్యం కోసం పోరాడి ఎన్నోసార్లు జైలు పాలు అయ్యారని, దళితుల అభ్యున్నతికి ఉద్యమించిన ధన్యజీవి పొట్టిశ్రీరాములని కొనియాడారు. చెన్నై లోని అయన స్మారాకమందిరానికి ప్రభుత్వం నిధులు విడుదల చేసి పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ జనార్దన్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్డెయ్య యాదవ్, తెలుగుయువత నగర అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, ఎస్సీ సెల్ పార్లమెంట్ కార్యదర్శి గద్దం శ్రీనివాసులు, టిఎన్ఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు అనిల్, ఎస్సీ సెల్ నగర కార్యదర్శి నవీన్, 22వ డివిజన్ ఇంచార్జి శ్రీనివాసులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములకు ఘన నివాళి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని గోకుల్ సర్కిల్ వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం టీడీపీ నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని నినదించి అణగారిన కులాలు సమాజంలో సమానత్వం గా బ్రతకాలని దళితులకు పవిత్ర పుణ్యక్షేత్రాలలో ప్రవేశం కల్పించి దైవం దృష్టిలో మానవులందరు సామానులేని నిరూపించిన మహోన్నత వ్యక్తి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరా ములు అని ఆయన త్యాగాలను తెలుగుదేశం పార్టీ ఆదర్శంగా తీసుకొని చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాల సీఎంగా ఎనలేని కృషి చేశారన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా గోకులాడ్జి సర్కిల్ లోని విగ్రహానికి టిడిపి నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పిం చారు. నివాలు అర్పించిన వారిలో టిడిపి పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు వినోద్ కుమార్, జలతోటి జయకుమార్, ప్రేమ్ కుమార్, రాయల్ కరీముల్లా పాల్గొన్నారు.అలాగే కడప నగరంలోని గోకుల్ సర్కిల్ వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి 44వ డివిజన్ ఇన్‌చార్జి ఖాజాపీర్ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని నినదించి అణగారిన కులాలు సమాజంలో సమానత్వంగా బ్రతకాలని దళితులకు పవిత్ర పుణ్యక్షేత్రాలలో ప్రవేశం కల్పించి దైవం దృష్టిలో మానవులందరు సమానులేనని నిరూపించిన మహోన్నత వ్యక్తి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని ఆయన త్యాగాలను టీడీపీ ఆదర్శంగా తీసుకొని చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పఠాన్ ఖాజావలి, సయ్యద్ అలీ, తాహిర్, సయ్యద్ అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు.

పేదల ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం వద్దు

విశాలాంధ్ర - చెన్నూరు : పేదలకు నిర్మించే ఇళ్ల నిర్మాణాల్లో నిర్లక్ష్యం వహించవద్దని సత్వరమే పనులు పూర్తి చేయాలని ఎంపీపీ చిల్లర యాదవ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ సభా భవనంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కనపర్తి గ్రామం పొలంలో పేదలకు ఇచ్చిన జగనన్న కాలనీలో నాణ్యవంతంగా పనులు చేపట్టాలని అలాగే చేపట్టిన పనులను సత్వరమే పూర్తి అయ్యే విధంగా చర్యలు చేప సమీక్ష సమావేశంలో ఆయన అధికారులకు తెలియజేశారు. వర్షం కారణంగా అక్కడి నిర్మాణాలు ఏమాత్రం దెబ్బతిన్నవని, ప్లాట్ లలో వర్షపు నీరు నిలవడానికి గల కారణం అక్కడ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు డ్రైనేజీ పనులు చేపడుతున్నారని దీంతో ప్లాట్‌లలో నీళ్లు నిలవడం జరిగిందని అంతేతప్ప, ఎక్కడ కూడా నీళ్లు నిలిచే అవకాశం లేదని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పటాన్ అలీ ఖాన్, ఎంపీడీవో జాన్ వెస్లీ, ఏపిఎం గంగాధర్, హౌసింగ్ ఏఈ సునిల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వఉన్నత పాఠశాల రమణప్ప సత్రం నందు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మానవత సంస్థ సభ్యులు డి. వి. కొండారెడ్డి, బి. హరి చంద్రారెడ్డి, జి చంద్రశేఖర్ రెడ్డిలు నైతిక విలువలు, వాటి విశిష్టత, వాటి ఉపయోగాలు, అలాగే ఉమ్మడి కుటుంబవ్యవస్థ అనే అంశాలను విద్యార్థులకు విశదీకరించారు. అనంతరం వీటిపై ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీలల్లో 1,2,3,4, స్థానాలు సాధించిన విజేతలకు బహుమతులుగా మెమెంటోలను, జిప్ ఫైల్స్ అందచేశారు. కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్టీపీపీ కార్మికుల వంటావార్పు

సమైఖ్యాంధ్ర ఉద్యమ స్ఫూర్తి- 1649 పోస్టుకార్డులతో సీఎంకు లేఖలు- ప్రభుత్వంపై కార్మికుల నిరసన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : గత కొన్నేళ్లుగా రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో కాంట్రాక్టు కార్మికులుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని ఇక్కడి కార్మికులు కోరుతున్న సంగతి అందరికీ తెలిసిందే. 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు విపక్ష నేత హోదాలో పాదయాత్ర సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాము అధికారంలోకి రాగానే విద్యుత్‌రంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరినీ వెంటనే రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిన సంగతి కూడా విదితమే. ఆ ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ తొలుత జిల్లాలోని ఆర్టీపీపీ కార్మికులకు వెంటనే న్యాయం చేస్తాడని అందరూ భావించారు. కానీ నేటి వరకు ఇచ్చిన హామీ అమలు అంశం తెరపైకి రాకపోగా కార్మికుల నిరసనలు, ఉద్యమాలను ఖాతరు చేయని పరిస్థితి నెలకొందని కార్మికవర్గాలు అంటున్నాయి. ఆర్టీపీపీ కార్మికులు గత 25 రోజులుగా వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. గురువారం ఏకంగా రోడ్డుపైనే వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టి తమ తీవ్ర నిరసనను అటు జెన్‌కో యాజమాన్యానికి ఇటు ప్రభుత్వానికితెలియజేయడం గమనార్హం. కొద్ది రోజుల క్రితం ఇక్కడి భూ నిర్వాసితుల శిబిరాన్ని సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి జెన్‌కో యాజమాన్యంతో చర్చించి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడం, సాక్షాత్తు పరిశ్రమ సీఈ మురళీకృష్ణ నిమ్మరసం ఇచ్చికార్మికుల దీక్షలను విరమింపచేసిన సంగతి విదితమే. అయితే కాంట్రాక్టు కార్మికుల నిరసనలను మాత్రం విరమింపచేసే ఆలోచన అటు ప్రజా ప్రతినిధులకు గానీ ఇటు పరిశ్రమ అధికారులకు గానీ కలుగకపోవడం గమ నార్హం. దీంతో కాంట్రాక్టు కార్మికులు తమ నిరసన పర్వంలో మార్పు తెస్తూ ఏకంగా వంటా వార్పుకు దిగడం సమైఖ్యాంధ్ర ఉద్యమాన్ని తలపింపచేసింది. అయితే జిల్లాలోని రాజకీయ పార్టీలు ఏ కారణం చేతనో కాంట్రాక్టు కార్మికులకు అండగా నిలువకపోవడంతో ఉద్యమం పరిశ్రమ ద్వారాల వద్దకే పరిమితం అయిందని చెప్పవచ్చు. ఇప్పటికైనా రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజాప్రతి నిధులు ఏకమై కార్మికుల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాగా గురువారం ప్రాంతీయ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన వంటావార్పు కార్యక్రమంతో పాటు 1649 పోస్టుకార్డులతో ముఖ్యమంత్రికి లేఖలు పంపే కార్యక్రమాలు జయప్రదంగా ముగిశాయి. కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమకు న్యాయం జరిగేంత వరకు పోరాటాలు ఆపేది లేదని తేల్చిచెప్పారు. కాంట్రాక్టు కార్మికుల వంటావార్పు కార్యక్రమానికి మద్దతునిచ్చిన పరిశ్రమలోని పలు కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొని ప్రసంగించారు.

విజృంభిస్తున్న వింత వ్యాధులు

గాయాలపాలవుతున్న గోవులు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణంలో వింత వ్యాధులు విజృంభిస్తుండటంతో గోవులు గాయాలపాలవు తున్నా యి. ఇటీవల కాలంలో గాయాలపాలైన గోవుకు పశుసంవర్థకశాఖ వైద్యులు వైద్యపరీక్ష లు నిర్వహిం చడంతో లంపి వ్యాధి అని తేలింది. ఈ వ్యాధి మనుషులకు సోకకపోయినా గోవులకు మాత్రం ప్రాణాంతకమని వైద్యులు తేల్చిచెప్పారు. సకాలంలో తగు వైద్యచికిత్సలు చేయించకపోతే వాటి ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదముందని కూడా వారు వెల్లడించారు. గోవును పూజిస్తే సకల దేవతలను పూజించినట్లుగా పురాణాలు చెబుతున్నాయని హైందవులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ విచిత్రమైన వ్యాధికి గోవులు తల్లడిల్లుతున్న విషయం స్థానికులు గమనిం చారు. గోవు శరీరంపై బొబ్బలురావడం, అవి పగిలి రక్తపుపండ్లుగా పశు సం వర్ధక శాఖ అధికారులు నిర్లక్ష్యం వల్లే ఈ వ్యాధి తీవ్రతరమవుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఈ వింత వ్యాధి పట్ల పశుసంవర్థక శాఖ స్పం దించకపోతే వాటి ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందని పులువురు వ్యాఖ్యానిస్తు న్నారు. అంతర్జాతీయ పశు పరిశోదన కేంద్రం కూత వేటు దూరం లోనే ఉన్నా, పశు వైద్య కేంద్రాల ముందే వింత వ్యాధులు కనిపిస్తు న్నా ఎటు వంటి ఉపయోగాలు గోమాతలకు కలగడం లేదంటే వ్యవస్థలు ఎంత నిర్వీర్యం గా పనిచేస్తున్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి వింత వ్యాధి నుంచి గోవులను రక్షించాల్సిన బాధ్యత పశుసంవర్థకశాఖ అధికారులపైనే ఉంది. ఆవులను నిర్లక్ష్యంగా రోడ్డు మీద వది లేసిన వాటి యజమానులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

ఎన్‌సీసీ మాక్‌డ్రిల్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : దేహ దారుఢ్యానికి, చక్కటి శరీర సౌష్ట వానికి డ్రిల్ ఒక ఔషధంలా పనిచే స్తుందని ఎన్.సి.సి 30 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ విభోర్ గుప్తా అన్నారు. నగరంలోని తెలుగుగంగ కాలనీలో నిర్వహించబడుతున్న 11వ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంపు నందు నాల్గవ రోజులో భాగంగా ఎన్.సి.సి క్యాడెట్లకు డ్రిల్, మ్యాప్ రీడింగ్ పై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్.సి.సి అధికారి లెఫ్టినెంట్ డా. నీలయ్య మాట్లాడుతూ డ్రిల్ లో పరిపూర్ణత మ్యాప్ రీడింగ్ లో మెలకువలు నేర్చుకోవడం ద్వారా ఎన్.సి.సి పరీక్షలలో మంచి గ్రేడింగ్ సాధించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ తాప, ఎన్.సి.సి అధికారులు లెఫ్టినెంట్ మహేష్, వెంకటరమణ, రాజశేఖర్, ఇమామ్ కాసిం ఆఫీస్ సిబ్బంది సూపరింటెండెంట్లు సరస్వతి, డేవిడ్, ఉమ, ప్రియా, రాజగోపాల్ రెడ్డి, శివ ప్రసాద్ పరేడ్ శిక్షకులు సుబేదార్ మేజర్ సుఖేందర్ సింగ్, ఈశ్వర్ రెడ్డి, ఎస్.ఎస్ రావు, జగదీశ్వర్, క్యాడెట్లు పాల్గొన్నారు.

హైస్కూల్ సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని మల్లెపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అనేక సమస్యలకు కారణమైన ప్రధానో పాధ్యాయుడు కృష్ణనాయక్ మరియు ఉపాధ్యాయుడు బ్రహ్మానందరెడ్డిలను సస్పెండ్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) జిల్లా ఉపాధ్యక్షుడు గండి సునీల్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం బి.మఠం మండల కేంద్రంలోని సుందరయ్య భవన్ నందు విలేకరులతో మాట్లాడుతూ మల్లెపల్లె జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యా యుడు విద్యార్థిని, విధ్యార్థులకు అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్నారని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ అనేక మార్లు పాఠశాల వద్ద ఆందోళన చేయడం జరిగిందని అన్నారు. అలాగే జిల్లా అధికారుల దృష్టికి కూడ తీసుకెళ్లినప్పటికి పట్టించుకోకపోవడం దారుణం అన్నారు.ఇప్పటికైన వారిపై చర్యలు తీసుకోకపోతే నేడు విధ్యార్థిని, విధ్యార్థులు తల్లిదండ్రులతో కలిసి ఎస్ఎఫ్ఐ కూడ ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు కలివెల రాజశేఖర్, ఎర్రంపల్లి అజయ్, సహాయ కార్యదర్శి సందీప్, కమిటీ సభ్యులు రాహుల్ పాల్గొన్నారు.

సమస్యలపై 23న సీఎంకు వినతిపత్రం ఇస్తాం

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపంలోని టీడీపీ కార్యాలయంలో టిడిపి నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కడప జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్‌బాషా మాట్లాడుతూ ఈనెల 23వ తారీఖున సీఎం జగన్ కడప జిల్లా పర్యటనలో భాగంగా కమలాపురం నియోజకవర్గంలో పర్యటిస్తున్న నేపథ్యంలో సీఎం జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న కమలాపురం నియోజకవర్గ సమస్యలపై కమలాపురం మున్సిపాలిటీలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ, ఉపాధి హామీ పనులు లేక దాదాపు 3200 జాబ్ కార్డులు కోల్పోయి పేద మధ్యతరగతి ప్రజలు జీవనోపాధి కోల్పోయి అవస్థలు పడుతున్నారని కమలాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో రోడ్లు, పారిశుద్ధ్యం లోపించి విష జ్వరాలు ప్రబలుతున్నాయని, కమలాపురం సమస్యలు 23న సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం ప్రభుత్వ ఆసుపత్రి మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, జిల్లా బీసీ ఉపాధ్యక్షులు శంకర్ యాదవ్, కమలాపురం మండల రైతు అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, రామునిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి : సీపీఐ

విశాలాంధ్ర - కమలాపురం : జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన మండుస్ తుఫాన్ వల్ల దెబ్బ తిన్న బుడ్డ సెనగ మినుము పెసర పత్తి వరి ఉద్యాన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, జిల్లా అధికార యంత్రాంగం స్పందించి తక్షణమే రైతులను ఆదుకోవాలని నష్టపోయిన ప్రతి రైతుకు హెక్టార్కు 40000 చొప్పున పెట్టుబడి రాయితీ అందించాలని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు కొమ్మది ఈశ్వరయ్య, సిపిఐ మండల కార్యదర్శి నాగేశ్వరరావు కోరారు. గురువారం పెద్ద చెప్పలి తదితర గ్రామాలలో దెబ్బతిన్న పంటలను వారు పరిశీలించి మాట్లాడారు. ౦తాంగ సమస్యల పైన క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి జిల్లా అధికారులకు తెలియజేస్తామన్నారు. మండుస్ తుఫాను వల్ల దెబ్బతిన్న అన్ని రకాల పంటలకు సంబంధించిన నివేదికను పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పల్లా వరప్రసాద్, పవన్ కుమార్, రైతు సంఘం నాయకులు ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకర్లతో నీటి సరఫరా

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పట్టణంలోని సీనప్ప బావి వీధి వద్ద నూతన డ్రైనేజ్ కాలువల నిర్మాణాలు చేపట్టడంతో అక్కడ ఉన్న మెయిన్ పైప్‌లైన్ పగిలిపోవడంతో అక్కడ నుండి ప్రజలకు నీటి సరఫరా చేసే మెయిన్ పైప్‌లైన్ పగిలిపోవడంతో ప్రజలకు నీటి సరఫరా నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న పొరుమామిళ్ళ మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ ప్రజలకు నీటి అసౌకర్యం కలగకుండా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. అదేవిధంగా ప్రజలకు ఏదో ఒక విధంగా నీటి సమస్య లేకుండా పరిష్కరించేందుకు పోరుమామిళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న మెయిన్ పైప్ లైన్ ద్వారా నీటిని సరఫరా చేసేందుకు మరమ్మతులు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నీటి సమస్య ఉందని భయపడద్దని అతివేగంగా నీటి కొరత సమస్య లేకుండా పరిష్కరిస్తామన్నారు. ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే మా దృష్టికి తీసుకురావడంతో సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు.

ఘనంగా శారదామాత 170వ జయంతి నిర్వహణ

విశాలాంధ్ర-కాశినాయన : ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలోని రామకృష్ణ ధ్యాన మందిరంలో ఈరోజు శారదా మాత 170 వ జయంతి రామకృష్ణ ధ్యాన మందిరం అధ్యక్షులు పూనూరు హనుమంతారెడ్డి విజయమ్మ దంపతుల ఆధ్వర్యంలో శారదామాత170వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగావంగల ప్రసూనలక్ష్మి ,విశ్రాంత ఉపాధ్యాయులు మద్దుల సుబ్బారెడ్డి పాల్గొని మాట్లాడుతూ శారదామాత శాంతి స్వరూపురాలు, సద్భక్తి, దయ, ప్రేమ భావాలతో ఆధ్యాత్మికానికి ఆదర్శ మహిళ గా పేరు ప్రఖ్యాతులు గడించారాన్నారు. రామకృష్ణ పరమహంస పరమపదించిన తర్వాత వారి బాధ్యతలను శారదామాత నిర్వహించారు. వారిలో స్వామి వివేకానంద శారదామాత అడుగుజాడల్లో నడుస్తూ ప్రపంచ ఆధ్యాత్మిక సృష్టి కర్తగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు తాలూకా వై ఎస్ ఆర్ సి పి నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు బోగోలు పోలయ్య, బ్రహ్మయ్య, బ్రహ్మానందరెడ్డి, గంగిరెడ్డి, ఈ వెంకట్రామిరెడ్డి, వేమారెడ్డి, ఎం వెంకటరామిరెడ్డి అనేక గ్రామాల నుండి రామకృష్ణ భక్తులు మహిళా భక్తులు అధికంగా పాల్గొని విజయవంతం చేశారు పాల్గొన్న భక్తాదులకు పూనూరు హనుమంతా రెడ్డి దంపతులు, పూజారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

అధిక ఫీజులను వసూలు చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి: ఏఐఎస్ఎఫ్



విశాలాంధ్ర-బద్వేలు : సిపిఐ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రవి, లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు మరల నిర్వహించే సప్లమెంటరీ ఫీజులను ప్రభుత్వం నియమిం చిన ఫీజుల కన్నా బద్వేల్ ప్రయివేట్ కళాశాలలు అధికంగా వసూలు చేస్తూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను తీవ్రంగా మోసం చేస్తున్నారని వారు మండిపడ్డారు. అంతేకాకుండా పరీక్షల సమయంలో హాల్ టికెట్లు ఇవ్వకుండా డబ్బులు కట్టలేదని అసభ్యకరంగా మాట్లాడుతూ విద్యార్థులను ఇష్టం వచ్చినట్టుగా దూషిస్తూ, విద్యార్థుల మనోభావాలు దెబ్బ తినే విధంగా వ్యవహరిస్తున్న కాలేజీ యాజమాన్యాల తీరును పూర్తిగా తప్పుబడుతున్నా మన్నారు. ప్రలోభాలకు గురి చేస్తున్న బద్వేలు ప్రైవేట్ కళాశాల యాజమా న్యాల పై జిల్లా విద్యాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి బన్నీ, హితేష్, ఏఐఎస్ఎఫ్ కార్యకర్త అంజీ పాల్గొన్నారు.

అరటి పంటను పరిశీలించిన ఉద్యాన శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర- లింగాల: లింగాల మండలం రామ న్నూతల ల్లె, గుణ కనలపెల్ల, చిన్న కుడాల గ్రామాల లో గురువారం ఉద్యాన శాస్త్రవేత్తలు అరటి పంటను పరిశీలించారు. మాండూస్ తుఫాను వల్ల కురిసిన వర్షాలకు అరటిపంటకు నష్టం వాటిల్లకుండా రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాలని కేంద్రం ఆదేశాల మేరకు అరటి జాతీయ పరిశోధనా కేంద్రం తిరుచ్చి నుంచి సాంకేతిక శాస్త్రవేత్తలు పల్లవిస్వామి, ముత్తు పులివెందుల అరటి పరిశోధనా కేంద్రం నుంచి ప్రధాన శాస్త్రవేత్త సుశీల, ఉద్యానశాఖ ఏడీ సుభాషిణిలు క్షేత్రస్థాయిలో అరటిపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో వారు మాట్లాడుతూ అరటిపంట సాగు చేసే విధానం గురించి తెలుసుకున్నారు. రైతులు వెలిబుచ్చిన సందేహాలను వారు నివృత్తిచేశారు. అనంతరం సాగుకు ఉపయోగపడే సలహాలు ఇచ్చారు. తుఫాను సంబవించిన సమయంలో వీచిన ఈదురుగాలుల వల్ల నేలకొరిగిన అరటిపంటను ఏ విధంగా పునరుద్దరణ చేపట్టాలన్న అంశాలను వారు వివరించారు. అనంతరం రామన్నూతపల్లె గ్రామంలో రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్ర మంలో రామన్నూతలపల్లె వైసీపీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి, పులివెందుల ఉద్యాన అధికారి రాఘవేంద్రారెడ్డి, పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తాం: డీఎస్పీ

విశాలాంధ్ర- పులివెందుల టౌన్: పులివెం దుల ప్రాంతంలో అసాం ఘిక కార్యకలాపాలకు అడ్డు కట్ట వేస్తామని డీఎస్పీ శ్రీనివాసులు స్పష్టంచేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మట్కా గురించి తమపై నిరాధారమైన ప్రకటను చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటి వరకు మట్కా స్థావరాలపై దాడులు నిర్వహించి 30 కేసులు నమోదు చేశామన్నారు. సుమారు 84 మంది మట్కా బీటర్లను అరెస్టు చేసి వారి నుంచి రూ.3,51వ 230లు నగదును సీజ్ చేశామన్నారు. అలాగే పేకాట స్థావరాలపై కూడా దాడులు నిర్వహించి ఇప్పటి వరకు 42 కేసులు నమోదు చేసి 254 మంది పేకాల రాయుళ్లను అరెస్టు చేయడంతో పాటు వారి నుంచి రూ.15.37లక్షల నగదును సీజ్‌చేశామన్నారు. ఒక వైపు సర్వ సాధారణ, శాంతిభద్రత, పలురకాల విధులను నిర్వహిస్తూనే మరోవైపు అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపినట్లు శ్రీనివాసులు వెల్లడించారు.

మాండుస్ ప్రభావిత పంటల పరిశీలన

విశాలాంధ్ర-వేముల: వేముల మండలంలో ఇటీవల సంబవించిన మాండస్ తుఫాను ప్రభావం వల్ల కురిసన వానలకు దెబ్బతిన్న పంట పొలాలను గురువారం ఏరువాక కేంద్రం, ఊటుకూరు, కడప శాస్త్రవేత్త సి.ప్రత్యూష, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వి శిల్పకళ, వేముల మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు దుగ్గన్న గారి పల్లి పరిధిలోని పత్తి మరియు సెనగ పంటలను పరిశీలిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ తుఫాను కారణంగా జిల్లాలో వివిధ ప్రాంతాలలోని వివిధ రకాల పంటలు దెబ్బతిన్నా యన్నారు. ఈ పత్తి పంటలో గులాబీ రంగు పురుగు మరియు కాయ కుళ్ళు తెగులు ఉధృతిని గమనించినట్లు వారు వెల్లడించారు.

లింగాలలో: లింగాల మండలం రామన్నూతలపల్లె, చిన్నకుడాల గ్రామాలల్లో సాగు చేసిన శనగ పంటను వ్యవసాయాధికారి రమేష్, ఆర్‌బికె సిబ్బంది గురువారం పరిశీలించారు. మాండస్ తుఫాను కారణంగా కురిసన వర్షానికి శనగ పంట దెబ్బతిన కుండా తీసుకోవాల్సిన సలహాలు, సూచనలు వారు రైతులకు వివరించారు.. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ శనగలో భూమిలో శాతం ఎక్కువగా ఉండటం వల్ల శనగ పంటకు వేరుకుళ్లు తెగులు సోకే అవకాశం ఉందన్నారు. ముందు జాగ్రత్తగా చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. వేరుశనగ పంటలో పొగాకు లద్దెపురుగు నివారణకు కూడా తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు వారు రైతులకు విశదీకరించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

రాజంపేట నియోజకవర్గ డిఎల్‌డిఏ డైరెక్టర్‌గా చుక్కా వెంకటేష్

విశాలాంధ్ర-నందలూరు :: రాజంపేట నియోజకవర్గ పశు ఘనాభివృద్ధి సంఘం డైరెక్టర్‌గా ఎన్నికైన ముదిరాజు చుక్కా వెంకటేష్‌ని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లా పశూ ఘనాభివృద్ధి సంఘం డైరెక్టర్‌గా మాధవరెడ్డిని ఎన్నికయ్యారని, నాపై నమ్మకంతో రాజంపేట నియోజకవర్గ పశు ఘనాభివృద్ధి సంఘం డైరెక్టర్‌గా ఎన్నుకున్నందుకు జెడ్‌పిటిసి ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డికి, ఎంపి మిధున్ రెడ్డికి, ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జునరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రంథాలయంలో అమరజీవి, పటేల్ వర్ధంతి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక రామేశ్వరం బాలబాలికల గ్రంధాలయంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు, మాజీ ఉపప్రధాని దివంగత సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని ఘనంగా నిర్వహిం చారు. చైతన్య సాంఘీక సేవా సంఘం అధ్యక్షులు కరుమూరి వెంకటరమణయ్య, విశ్రాంత తెలుగు పండితులు డి.యం భాస్కర్‌రాజు, హిందీ పండితులు సత్యనారాయణలు విచ్చేసి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీంసాహెబ్, వెంకటరమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

సంగీతంలో ప్రథమ బహుమతి సాధించిన మనస్విని

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవాల పోటీలలో ఫియానో వాయిద్యంలో ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన నాయిని మనస్విని రాష్ట్ర స్థాయిలో ప్రథమస్థానం సాధించింది. ఈనెల 12వ తేది విజయ వాడలో 8వ తరగతి నుండి ఇంటర్మీడియట్ స్థాయి వరకు పోటీలు నిర్వహించారని తెలిపారు. స్థానిక ఎద్దుల వెంకటసుబ్బమ్మ బాలికోన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మనస్విని ఫియానో వాయిద్యంతో రాష్ట్ర స్థాయిలో ప్రథమస్థానం సాధించడంతో రాష్ట్ర పరిశోధన డైరెక్టర్ బండ్ల ప్రతాప్‌రెడ్డి చేతులమీదుగా మొదటి బహుమతి అందుకోవడంతో ఎద్దుల వెంకటసుబ్బమ్మ బాలికోన్నత పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినిలు హర్షం వ్యక్తం చేశారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



తాము చెప్పిందొకటైతే వారు స్పందించేది మరొకటి: టీడీపీ

విశాలాంధ్ర-పులివెందుల: తాము చెప్పిందొకటైతే అందుకు వైసీపీ నాయకులు స్పందించేది మరొకటిలా ఉందని టీడీపీ పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ హనుమంతుగారి శివ, ఎస్టీ సెల్ యువనాయకుడు సాతుపాటి రఘు, ఎస్సీ సెల్ పట్టణ ఉపాధ్యక్షుడు రామాంజనేయులు వెల్లడించారు. పులివెందుల పట్టణంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ సీఎం జగన్ సొంత నియోజకవర్గంలోనే సామాన్యుడికి భద్రత లేదంటూ రవిశంకర్ అను వ్యక్తిని కిడ్నాప్ చేయడం, మహిళ అనే కనికరం కూడా లేకుండా అతని భార్య గీతాను దుర్భాషలాడుతూ భయభ్రాంతికి గురిచేసిన సంఘటనను బుధవారం ఎమ్మెల్సీ బీటెక్ రవి పత్రికా విలేకరులకు వివరించారన్నారు. పులివెందుల ప్రాంతంలో చోటు చేసుకున్న అరాచకాలు, దౌర్జన్యాలను ఈ నెల 25వ తేదీన పులివెందులకు విచ్చేయనున్న సీఎం జగన్‌కు వివరిస్తామని పేర్కొన్నారన్నారు. కానీ ఈ విషయానికి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ స్పందించకుండా ఎమ్మెల్సీ మాట్లాడిన విషయాన్ని కూడా అర్థంచేసుకోకుండా ఏదో స్క్రిప్టు రాసినట్లు చదువుతూ గురువారం పత్రికా విలేకరులకు వెల్లడించడం సిగ్గుచేటన్నారు. స్థలాల అగ్రిమెంట్ల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. స్థలం ప్రస్తావనే తమనేత బీటెక్ రవి ప్రస్తావించలేదన్నారు. అందులో కోర్టు పరిధిలో ఉన్న విషయాలను తాము ఎప్పుడు వ్యాఖ్యానించమన్నారు. కేవలం ప్రజలను డైవర్ట్ చేయడానికి వరప్రసాద్ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. రవిశంకర్‌ను కిడ్నాప్ చేయలేదని నిరూపిస్తారా అంటూ వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు. తమ సవాల్ స్వీకరిస్తే ఎక్కడికి రమ్మంటే అక్కడికి తాము వస్తామని మరోసవాల్ విసిరారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకోవాల్సింది వైసీపీ నాయకులేనని వారు హితవు పలికారు.

నవరత్నాలు సినిమా విడుదల

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణ మునిసిపల్ ఇంఛార్జి వైఎస్. మనోహర్ రెడ్డి స్వగృహం నందు గురువారం ఉదయం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పథకాల పై పులివెందుల యువకుడు "పెద్దోళ్ల రవితేజ"నిర్మాణంలో తెరకెక్కిన లఘుచిత్రం "నవరత్నాలు" సినిమాను మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మునిసిపల్ చైర్మెన్ డాక్టర్ వరప్రసాద్ , రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి చేతుల మీదుగా గురువారం విడుదల చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, కరుణాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

ఇలాగైతే ఎలా..

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణంలో ఇటీవల మాండస్ తుఫాను కారణంగా కురిసిన వర్షాలకు చాలా ప్రాంతాలు బురదమయ్యాయి. లోతట్టు ప్రాంతాలకాలనీ వాసులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. చాలా వరకు కాలనీలల్లో చెత్తాచెదారం పేరుకుపోయింది. ఈ నేపధ్యంలో పట్టణ పరిధిలోని ప్రధాన రహదారికి ఇరువైపులా బురద పేరుకు పోయింది. వర్షాలు తెరపిచ్చి రెండురోజులవుతున్నా తడి ఆరలేదు. దుకాణాలు ముందు బురద తిష్టవేయడంతో వాటి యజమానులు ఇబ్బందులు పడుతున్నారు. బురద వల్ల ప్రజలు దుకాణాలల్లో రాలేకపోతున్నారని వాటి యజమానులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే పారిశుధ్య చర్యలు చేపట్టాలని దుకాణా యజమానులు కోరారు.

కుక్కల దాడిలో 20 గొర్రెలు మృతి

విశాలాంధ్ర-బి.కోడూరు : మండలంలోని బోడిగుండుపల్లె గ్రామానికి చెందిన చిన్నఖాజావలికి చెందిన 20 గొర్రెలు మంగళవారం రాత్రి కుక్కల దాడిలో మృ తిచెందాయి. వర్షం వస్తుండటంతో అజాగ్రత్తగా ఉండటం వల్ల కుక్కలు దాడి చేశాయని చిన్నఖా జావలి తెలిపారు. మృతి చెందిన గొర్రెల విలువ సుమారు రూ.2.50 లక్షలు ఉంటుందన్నారు. జీవాలపై ఆధారపడి జీవిస్తున్న తనకు తీవ్ర నష్టం వాటి ల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. విషయం తెలుసుకున్న పశువైద్యాధికారి డాక్టర్ భర ద్వాజకృష్ణ మృతిచెందిన గొర్రెలను పరిశీలించి పశు నష్టపరిహారం నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదికలు పంపనున్నట్లు తెలిపారు. అలాగే వర్షా కాలంలో గొర్రెల కాపరులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

నష్ట నివారణ చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర-ఖాజీపేట : వరిపంట నష్ట నివారణ చర్యలతో పాటు పత్తి పంటకు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని ఏరువాక శాస్త్రవేత్తలు శిల్పకళ, మహేష్బాబు, ప్రశాంత్ రైతులకు సూచించారు. గడచిన రెండు రోజులు కురిసిన వర్షం వల్ల మండలంలో వరి పంటతో పాటు పత్తి పంట దెబ్బతింది. ఈ సందర్భంగా ఖాజీపేట మండలంలోని సుంకేశుల గ్రామంతో పాటు పలు గ్రామాల్లో ఏరువాక శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు పర్యటించారు. రైతులతో మాట్లాడి పంట నష్టం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు సూచనలు చేశారు. ఖాజీపేట మండలంలో 124 హెక్టార్లు వరి పంట దెబ్బతిన్నట్లు తెలిపారు. ఉన్న పంటలను కాపాడుకునేందుకు వెంటనే చర్యలు చేపట్టేందుకు పలు సూచనలు చేశారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-రాజుపాళెం: మాండూస్ తుపానుతో పంటలను నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చి ఆదుకో వాలని సీపీఐ ఏరియా సమితి కార్యదర్శి సుబ్బరా యుడు, రాజుపాళెం మండల కార్యదర్శి నాగరాజు అన్నారు. మండలంలోని కొర్రపాడు గ్రామంలో బుధవారం సీపీఐ బృందం తుపానుతో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.40వేల నుంచి రూ.80వేలు ఇవ్వాలని కోరారు.

ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేయండి

విశాలాంధ్ర-గోపవరం : జగనన్న ఇళ్ల నిర్మాణ పనులను పూర్తిచేసి అనుకున్న లక్ష్యానికి చేరుకోవాలని మండల ప్రత్యేకాధికారి ఎం.నాగరాజు పేర్కొన్నారు. బుధవారం మండల అభివృద్ధి కార్యాలయంలో మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వర్షాల కారణంగా ఇళ్ల నిర్మాణ పనులకు ఆటంకం కలగడంతో పురోగతి కనిపించలేదని తెలిపారు. ఈ నెల 21వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా సామూహిక గృహప్రవేశాలు నిర్వహిం చాల్సి ఉండగా గురువారం నుంచే జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

పక్కా ప్రణాళికతోనే మండల అభివృద్ధి

విశాలాంధ్ర-బి.కోడూరు : మండలాన్ని పక్కా ప్రణాళికతో అభివృద్ధి చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ కోడూరు చెన్నమ్మ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని వెలుగు సభా భవనంలో ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీఓ చంద్రమౌళీశ్వర్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్రెడ్డి మాట్లాడుతూ ఎంపీడీఓ కార్యాలయం వర్షం వస్తే చిత్తడిగా మారి అధికారులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని, ముందస్తుగా వచ్చిన నిధులతో ఎంపీడీఓ కార్యాలయాన్ని ఆధునీకరించాలని ఎంపీ డీఓకు సూచించారు. అందుకు స్పందించిన ఎంపీడీఓ 15వ ఆర్థిక సంవత్సరం నిధులతో ఎంపీడీఓ కార్యాలయాన్ని అవసరమైన మేర ఆధునీకరణ కోసం సంబంధిత అధికారులతో నివేదికలు తయారు చేసి సిద్ధం చేస్తామని తెలిపారు.

పొట్టిశ్రీరాములుకు నివాళులర్పించిన ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అమరజీవి పొట్టిశ్రీరాములు ప్రాణ త్యాగం చేసి ప్రజల మదిలో చిర స్థాయిగా ఉండిపోయారని జిల్లా ఎస్పీ అన్బురాజన్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో అమర జీవి పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఎస్పీ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఓ ఎ.ఓ జ్యోతి, ఆర్.ఐ వీరేష్, కోర్ట్ మానిటరింగ్ సెల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్‌రావు, ఆర్.ఎస్.ఐలు, పోలీస్, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్ వెంకటసుబ్బయ్యకు ఘన సత్కారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప ప్రకాష్ నగర్ కు చెందిన కార్తిక్ అనే బాలుడి ప్రాణాలు కాపాడి కడప జిల్లా యస్పి చేతుల మీదుగా రివార్డు పొంది అభినందనలు పొందిన హెడ్ కానిస్టేబుల్ వెంకట సుబ్బయ్యని రక్షణ స్వచ్ఛంద సంస్థ, జై భీమ్.మాల.మహాసేన ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రక్షణ, జై భీమ్ మాల.మహాసేన అధ్యక్షులు పల్లెకొండు సంపత్ మాట్లాడుతూ వెంకట సుబ్బయ్య విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే వ్యక్తి గతంలో కరోన సమయం వరదల సమయంలో కూడా ఉత్సాహంగా తన బాధ్యతలను నిర్వర్తించారన్నారు. ఈయన ఇంకా ఉన్నత స్థితి పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేముసైతం అయ్యవారయ్య, శ్యాంసున్, చైతల్య, అశ్వర్థ్ రెడ్డి పాల్గొన్నారు.

వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి: టీడీపీ

విశాలాంధ్ర-పులివెందుల: టీడీపీ నాయకులు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బావుంటుందని వైసీపీ కౌంటరిచ్చింది. పులివెందుల పట్టణంలో విచ్చలవిడిగా మట్కా జరుగుతోందని, ఈ విషయమై తాను ఈ నెల 25న పులివెందులకు విచ్చేస్తున్న సీఎం జగన్‌కు వివరిస్తామని ఎమ్మెల్సీ బీటెక్ రవి చేసిన వ్యాఖ్యలను మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ గోటూరు చిన్నప్ప, వైస్ ప్రెసిడెంటు సర్వోత్తమరెడ్డి ,సివిల్ సప్లయిస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, బలిజసంఘం ప్రెసిడెంట్ గూడూరు గురుప్రసాద్, కౌన్సిలర్లు పార్నపల్లె కిశోర్, గాజుల బాబయ్యలు ఖండించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎదారోపణ లు చేసే ముందు వాటి నిజానిజాలు తెలుసుకోవాలన్నారు. 420 పనులు చేస్తూ, 420 మాటలు చెప్పే వాళ్లను అడ్డుపెట్టుకొని టీడీపీ నాయకులు చేస్తున్న ఆరోప ణలను పూర్తిగా అవాస్తవమన్నారు. అందరినీ మోసం చేస్తూ బతుకుతున్న వ్యక్తిని అడ్డుపెట్టుకొని మీరు మాపై చేసిన నిందారోపణలు ఏమాత్రం సబబు కాదని వారు పత్రికా ముఖంగా తెలియజేశారు. ఇప్పటికైనా విమర్శలు నిందలు వేసే వారు సరైన ఆధారాలతో చేస్తే బాగుంటుందని, లేదా వాటి నిరూపణకు బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని హితవు పలికారు.

వీధి దీపాల ఏర్పాటు పనులు ప్రారంభం

విశాలాంధ్ర- యర్రగుంట్ల : పురపాలిక పరిధిలోని 1వ కౌన్సిల్ వార్డు ప్రకాశ్‌నగర్ మెయిన్ రోడ్డు వెంబడి విద్యుత్ స్థంభాలు, వాటికి వీధి దీపాల ఏర్పాటు పనులు గురువారం ప్రారంభమయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి ఆదేశానుసా రం మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి చొరవతో పనులు కొనసాగు తున్నట్లు ఆ వార్డుకు చెందిన అధికార వైసీపీ ఇన్‌ఛార్జి మోపూరి ప్రశాంత్ తెలిపారు. సమస్యను నాయకుల దృష్టికి తీసుకుపోవడంతో వారు స్పందించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ప్రశాంత్ హర్షం వ్యక్తం చేశారు. పనులు ప్రారంభం పట్ల ఆ ప్రాంత వాసులు సంతోషం వ్యక్తం చేశారు. కాగా కొనసాగుతున్న పనులను గురువారం ప్రశాంత్ పర్యవేక్షించారు.

మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి రాణించాలి

విశాలాంధ్ర - చెన్నూరు : చెన్నూరులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన సైన్స్ ఫెయిర్‌లో రాణించిన విద్యార్థు లు జిల్లా స్థాయిలో కూడా రాణించాలని మండల విద్యాశాఖ అధికారి స్టెల్లారాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలల స్థాయిలో ఐదు అంశాల లో విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శించి వివరించడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టుల్లో గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో కూడా రాణించాలని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుండే శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని ఆమె సూచించారు. ఇటువంటి పోటీలు విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపుతాయని తెలిపారు. మండల స్థాయి విజేతలకు బహుమతులు అందజేశారు. మండల స్థాయి విజేతలు జనవరి 27, 28 తేదీల్లో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుకన్య, సైన్సు ఉపాధ్యాయులు గంగాధర్, సత్యనారాయణ, శ్రీదేవి, షీలా రాణి, శ్రీనివాసులు, సిఆర్పి లు గురవయ్య, రవిలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యతో ప్రజల అవస్థలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలోని సోమిరెడ్డిపల్లె పంచాయతీలోని సోమిరెడ్డిపల్లె, నర్సన్నపల్లె గ్రామాలలో త్రాగునీటి సమస్యలు ఉండటంతో పలుమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలిపిన సమస్యలు పరిష్కరించకపోవడం మోటార్లు రిపేరు రావడంతో అవస్థలు తప్పడం లేదన్నారు. చేతి పంపు బోర్లు కూడ రిపేర్లకు నోచుకోకపోవడం గత వారం నుండి నీటి సమస్య ఉందని గ్రామస్థులు తెలిపారు. ఇప్పటికైన అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టాలని గ్రామస్థులు తెలిపారు.

సిద్దవటం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ముమ్మడి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : సిద్దవటం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ముమ్మడి శ్రీధర్‌రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ముమ్మడి శ్రీధర్‌రెడ్డి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఈ పదవి ఇవ్వడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ముమ్మడి శ్రీధర్‌రెడ్డి ఒంటిమిట్ట మండలంలో ముమ్మడి సంజీవరెడ్డి జ్ఞాపకార్థం సాలాబాద్ గ్రామ పంచాయతీలోని మలకాట్‌పల్లె, పెన్నానగర్, సాలా బాద్, రాచగుంటపల్లె, ఇబ్బరాంపేట గ్రామాలలో శుద్ధిజలం అందజేయడం, ఆధ్యాత్మిక చింతన పెంచేందుకు సాలాబాద్ గ్రామం నందు మలకాట్‌పల్లె గ్రామంలో పెన్నానగర్, రామకృష్ణనగర్, విద్యానగర్‌లలో రామాలయాలను నిర్మించి ఆధ్యాత్మిక చింతనను చాటుకున్నారు. మండలంలోని రైతులందరికీ వ్యవసాయ కమిటీ ద్వారా సమస్యలు తొలగిపోతాయని మండల రైతులు హర్షంవ్యక్తం చేస్తున్నా రు. ఈ పదవికి సహకరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ మిధున్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర హౌసింగ్‌బోర్డు డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.

కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : ఏఐటియుసి జాతీయ మహాసభలు డిశంబర్ 16 నుంచి 20 వరకు విజయవంతం కావాలని కడప రైల్వేటేషన్ వద్ద కేరళ రాష్ట్రంలో అలపూజ వెళ్తూ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. ఈ మహాసభల ద్వారా కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని ఎందరో మహానుభావులు ప్రాణత్యాగం చేసిన ఎనిమిది గంటల పనివిధానం రద్దుచేసి 12 గంటల పని అమలకు మొగ్గు చూపుతున్నారని, లేబర్ డిపార్ట్మెంట్ను నిర్వీర్యం చేసి ఫెసిలిటేటర్ వ్యవస్థను ప్రవేశ పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. శాశ్వత స్వభావంగల పోస్టుల్లో సైతం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, అప్రెంటిస్, ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ తదితర పద్ధతుల్లో నియమకాల చేస్తున్నారని, పర్మినెంట్ ఉద్యోగుల అనే భావనను నీరుగారిస్తున్నారని, అందువల్ల వీటిని కార్మికుల కోడ్స్ అనేకంటే "కార్పొరేట్ కోడ్స్" అనడంలో అతిశ యోక్తి లేదన్నారు. కేరళలో ఈనెల 16 నుండి 20వ తారీకు వరకు ఏఐటీయూసీ జాతీయ మహాసభలు జరగనున్నాయని ఈ జాతీయ మహాసభల ద్వారా భవిష్యత్ కార్యచరణ రూపు దాల్చితామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసి.బాదుల్లా, అంగన్ వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి మంజుల, ఆశా కార్యకర్తల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుభాషిణి,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మద్దిలేటి, ఏఐటీయూసీ కమలాపురం ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హరిప్రసాద్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : టిడిపి రాష్ట్ర కార్యనిర్వా కార్యదర్శి హరి ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. హరిటవర్స్‌లో జరిగిన పుట్టినరోజు వేడుకలకు అభిమానులు టిడిపి నాయకులు బలిజ సంఘం నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి నాయకులు పాలెంపల్లి సుబ్బారెడ్డి, జిమిల్ ఆధ్వర్యంలో గజమాలతో సన్మానించి కేక్ కట్ చేసి పాత రిమ్స్‌లోని అల్ షిఫా మానసిక వికలాంగుల పున రావాస కేంద్రంలో కేంద్రంలో అన్నదానం, అలాగే రిమ్స్‌లో పేదలకు అన్నదాన కార్యక్రమం, భగత్ సింగ్‌నగర్‌లో వయోవృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టిడిపి మత్స్యశాఖ నాయకుడు రాంప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ బలిజ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ హరి ప్రసాద్ అందరివాడని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా తన సమస్యగా భావించి వారి సమస్యలు పూర్తి అయ్యేంతవరకు మనస్తత్వం ఉన్న మహోన్నత వ్యక్తి హరిప్రసాద్ అని కొనియాడారు. పార్టీకి ఎల్లప్పుడూ అండదండగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆయనకు 2024 లో కడప అసెంబ్లీ సీట్ ఇవ్వాలని చంద్రబాబు ను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగానికే ప్రభుత్వం పెద్దపీట: ఎంపీపీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: విద్య, వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తుందని మండల అధ్యక్షులు వీరానారాయణ రెడ్డి పేర్కొన్నారు. గురువా రం ప్రభుత్వ వసతి గృహాలలో విధ్యార్థులకు మెడికల్ క్యాంప్ సంధర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలను సాంఘీక సంక్షేమ శాఖ వసతిగృహాల అధికారులతో కలిసి విధ్యార్థులకు మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల అధ్యక్షులు వీరనారాయణ రెడ్డి హాజరయ్యారు. స్థానిక వైద్యాధి కారులు ఫల్లణిరాజ్, సంపత్‌తో పాటు సంజీవరెడ్డిలు, వైద్య సిబ్బంది పాల్గొని వసతి గృహ విధ్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. బలహీనంగా ఉన్న విధ్యార్థులు మంచి ఆహారం తీసుకొవాలన్నారు. విధ్యార్థులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. పేద విధ్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ నాడు-నేడు ద్వారా పాఠశాలలు, వసతిగృహాలు కూడ అభివృద్ధి చెందేవిధంగా ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టిందని అన్నారు. అనంతరం ఎంపీపీ వీరనారాయణ రెడ్డికు వసతిగృహ అధికారులు మునెయ్య, బాలుడు, విజయమ్మ, వెంకటేశ్వరమ్మలు శాలువాతో సత్కరించారు.

మంచి కార్యకర్తను కోల్పోయాం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండలంలోని మంటపంపల్లె గ్రామ పంచాయతీలో నిన్న జరిగిన స్కూటర్, ఆటో ప్రమాదంలో టీడీపీ కార్యకర్త ప్రసాద్ మృతి చెందాడు. ఈ మృతి వార్త తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్‌రాయుడు ఆసుపత్రికి వెళ్లి మృతి చెందిన ప్రసాద్ మృతదేహాన్ని పరిశీలించి నివాళి అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంచి టీడీపీ కార్యకర్తను కోల్పోయామన్నారు. బుధవారం ప్రసాద్ తన విధుల నిమిత్తమై చేను వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా ఎదురుగా వచ్చిన ఆటో ఢీకొనడంతో ప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన 108లో రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వారు తెలిపారు. గురువారం ప్రసాద్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. తన స్వగ్రామమైన మంటపంపల్లెలో ఆయనకు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట టీడీపీ సీనియర్ నాయకులు ఎద్దుల సుబ్బరాయుడు, ఒంటిమిట్ట టీడీపీ అధ్యక్షుడు గజ్జెల నరసింహారెడ్డి, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ ఎస్‌వి రమణ, టీడీపీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు, లాయర్ ఆదినారాయణ, ఉన్నం కిరణ్‌స్వామి, ఆంజనేయులు రెడ్డి, పెద్దఎత్తున మంటపంపల్లె గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

అమరజీవికి ఘన నివాళి

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లెలో గురువారం ఆమ్‌ఆద్మీపార్టీ నాయకులు అమరజీవి పొట్టిశ్రీరాములకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆప్ నాయకులు రహంతుల్లా, మాట్లాడుతూ ఆంధ్రుల ఆత్మగౌర వం కోసం అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్షచేసి ప్రాణాలు అర్పించారన్నారు. యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన కోరారు.

తొండూరులో: తొండూరు ఎస్‌పిఎఫ్ కార్యాలయంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్ల భాయ్ పటేల్ లకు ఘన నివాళులు అర్పించా రు. కార్యక్రమంలో డిస్ట్రిక్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పైడిపల్లి కిషోర్ , ఎస్పీఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

వల్లూరులో: స్థానిక వల్లూరు ఉన్నత పాఠశాల లో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కే.శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువా రం విద్యార్థులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుంధతి, సాయి ప్రసాద్, సురేష్, జలజాక్షి, సి.వి సురేంద్ర, రెడ్డెమ్మ, మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీలలో విజేతలుగా ఎస్ఆర్ఆర్ఎం కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక సిఎస్ ఎస్ఆర్ ఎస్ఆర్ ఆర్ ఎమ్ డిగ్రీ కళాశాల విద్యార్థులు వైవీయూ అంతర్గత తైక్వాండో పోటీలలో విజేతలుగా నిలిచారు. విద్యార్థులైన బి.ఏ (మూడవ సం.) వినయ్, బి.కామ్ (రెండవ సం.) సుధా గౌరి, బి.యస్సీ (రెండవ సం.) నాయబ్ రసూల్, బి.కామ్ (మొదటి సం.) నాగ రాజు, బి.బి.ఏ (మొదటి సం.) విద్యార్థులైన చంద్రకళ, రాజేశ్వర్ లు వివిధ స్థానాలలో ప్రతిభ కనబరిచారు. ఈ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ సి.వి.రాజగోపాల రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.పల్లా కృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ బి.నరహరి, జిమ్ మాస్టర్ సుమన్ అభినందించారు. అంతకుముందే ఆ కళాశాల కరెస్పాండెంట్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమని తెలిపారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్ల లోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ వ్యవస్థా పకులు డాక్టర్ గీత, తోమాస్ రెడ్డి చిత్త దంపతుల ఆధ్వర్యంలో వారి ప్రతినిధులు ఎల్.ప్రసాద్ రెడ్డి, జి.శ్రీకాంత్ రెడ్డిలు వల్లూరు మండలంలోని ఆర్‌సిఎం చర్చి వల్లూరు విచారణ, పైడి కాలువ విచారణ పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన వృద్ధులు 232 మందికి క్రిస్మస్, నూతన సంవత్సరాలను పురస్కరించుకొని ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఎఫ్.సి.ఎన్. సంస్థ గత 20 సంవత్సరాలుగా చేస్తున్న సేవలను వారికి వివరించారు. వాటిలో భాగంగానే పండుగ సమయంలో వృద్ధులకు పిల్లలకు 5000 మందికి ఈ సంవత్సరం దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్. జయప్రకాశ్ రెడ్డి, రెవరెండ్ ఫాదర్. చిన్నప్ప, వృద్ధులు పాల్గొని సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పొట్టిశ్రీరాములు విగ్రహానికి ఘన నివాళులు

విశాలాంధ్ర-అట్లూరు : ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పాటుపడిన మహనీయుడు టంగుటూరి ప్రకాశం పంతుల ని డాక్టర్ మీనాక్షి రెడ్డి పేర్కొన్నారు గురువారం బద్వేల్ పట్టణంలోని ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగ సంఘ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగ సంఘం అధ్యక్షులు మీనాక్షి రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 57 రోజులు ఆమర నిరాహారదీక్ష ఆంధ్ర రాష్ట్ర కోసం అసలు పాపిన మహనీయులలో మహనీయులు టంగుటూరి ప్రకాశం పంతులు ముఖ్యులని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య ట్రెజరర్ గంగన్న గౌరవ అధ్యక్షులు నారాయణ ఆర్గనైజింగ్ కార్యదర్శి పిచ్చయ్య ఉపాధ్యక్షు లు రాఘవరెడ్డి రామసుబ్బారెడ్డి ఆనందరావు ప్రసాద్ గౌరవ సలహాదారులు గురుమూర్తి ఉపాధ్యక్షులు మహబూబ్ సాహెబ్ శ్రీనివాస్ రెడ్డి సుబ్బరాయుడు చిన్న రాయుడు శ్రీరాములు తదితరు పాల్గొని పొట్టి శ్రీరాములు ఘనంగా నివాళులర్పించారు.

రేపు జిల్లాస్థాయి అథ్లెటిక్, జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: బాష అథ్లెటిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రేపు ఉదయం 9:30గంటలకు అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో 14సంవత్సరాలలోపు బాలురకు, బాలికలకు 60మీటర్లు, 600మీటర్లు, బ్రాడ్ జంప్, హైజంప్, కిడ్స్ జావెలిన్, 16సంవత్సరాలలోపు బాలురకు, బాలికలకు 80మీటర్లు, 600 మీటర్లు, 1600మీటర్లు లాంగ్ జంప్, హైజంప్, షాట్‌పుట్ జిల్లా స్థాయి పందేలు నిర్వహిస్తున్నట్లు బాష అథ్లెటిక్ ఫౌండేషన్ కార్యదర్శి వై.ఆహ్మార్ బాష ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా

డ్వాక్రా మహిళలకు, రైతులకు రుణాలు

విశాలాంధ్ర - సుండుపల్లి : మండలం మడితాడు గ్రామ పంచాయతీ జీకే రాచపల్లిలో ఉండే స్టేట్ బ్యాంకు దగ్గర నిర్వహించిన డ్వాక్రా మహిళలకు, రైతులకు నిర్వహించిన సమావేశంలో బ్యాంకు మేనేజర్ విజయ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ముద్ర యోజన కింద మడితాడు, పెద్ది నేని కాలువ, వానరాచపల్లి గ్రామాలకు చెందిన డ్వాక్రా మహిళలకు, రైతులకు, చిరు వ్యాపారులకు బ్యాంకు రుణాలు మంజూరు చేస్తున్నామని ఈ ప్రధానమంత్రి ముద్ర రోజుల కింద ఇస్తున్న రుణాలను అవకాశం ఉన్న లబ్ధిదారులు దరఖాస్తు చేసుకుని రుణాలను పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ చిదానంద నాయక్, బ్యాంకు సిబ్బంది, డ్వాక్రా మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. సోమవారం శ్రీ పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సరియా, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...అమర జీవి పొట్టి శ్రీరాములు ఒక గొప్ప త్యాగ మూర్తి, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడు మహనీయుడుని కొనియాడారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16 న జన్మించి 1952 డిసెంబరు 15న అమరులయ్యారన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడని ఆయన త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం 1956 నవంబర్1 న ఏర్పడిందన్నారు. ఆంధ్రులకు భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవారని, మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడన్నారు. మహనీయుల జయంతి వర్ధంతి కార్యక్రమములు వారి జీవితం నుండి స్ఫూర్తి పొంది యువత సన్మార్గంలో దేశ భక్తితో మెలగాలని కోరారు. ఈ సందర్భంగా రాయచోటి పట్టణంలో శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహ నిర్మాణానికి అందరికీ అనుకూలమైన ప్రాంతాన్ని గుర్తించి తమకు నివేదిక పంపాలని జిల్లా కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ సత్యనారాయణ, కలెక్టరేట్ ఏవో బాలకృష్ణ, బీసీసంక్షేమ శాఖ అధికారి సందప్ప, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు సురేష్ బాబు, హరీష్ బాబు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో: అన్నమయ్య జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధం తి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో తెలుగు వారు పడుతున్న ఇబ్బందులు తమిళుల నుండి వారు ఎదుర్కొంటున్న అవమానాలను వివక్షత ను స్వయంగా చూసిన శ్రీ పొట్టి శ్రీరాములు ప్రత్యేక రాష్ట్రమే ధ్యేయంగా 1952 అక్టోబర్ 19 నాడు మద్రాసులోని బులుసు సాంబమూర్తి గారి ఇంట్లో ఆమరణ నిరాహార దీక్షకు పూనినారు, సుమారు 56 రోజుల అనంతరం డిసెంబర్ 15న 1952 రోజున అర్ధరాత్రి శ్రీ పొట్టి శ్రీరాములు గారు అమరుడైనారు. ఈ విధంగా శ్రీ పొట్టి శ్రీరాములు గారు ఆంధ్ర రాష్ట్ర అవతరణ ధ్యేయంగా తన తుది శ్వాస విడిచారు. ఆయన మరణాంతర పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి పార్లమెంటు సాక్షిగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. అని ఎస్పి తెలియజేశారు.

రాయితీ యంత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-కలికిరి: ప్రభుత్వం రాయితీతో మంజూరు చేసిన గడ్డి కత్తిరింపు యంత్రాలను పాడి రైతులకు ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యు రాలు పద్మజ బుధవారం పంపిణీ చేశారు. రూ.33,970 రూ. 13,588 విలువ గల యంత్రాలను రాయితీతో రూ.20,382లకు ఆర్బీకేలలో దరఖాస్తు చేసుకున్న పాడి రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా కలికిరి ప్రాంతీయ పశువైద్యాశాల ఏడీఏ వెంకటముని నాయుడు మాట్లాడుతూ యంత్రాల వల్ల గడ్డిని పూర్తి స్థాయిలో పశు వులకు ఉపయోగించవచ్చ న్నారు. ముదురు గడ్డిని సైతం ముక్కలు చేసి పశువులకు వేయడంతో పాలలో కొవ్వు శాతం పెరుగుతుందని తెలిపారు. అలాగే ఈ యంత్రాల తో పాతర గడ్డి తయారుచేసుకోవచ్చ న్నారు. కార్యక్రమం లో మండల ప్రత్యేక ఆహ్వానితులు రత్నశేఖర్రెడ్డి, సీహెచ్సీ అభివృ ౨ కమిటీ చైర్మన్ సతీష్ రెడ్డి, పశువైద్యాధికారి గిరినాథ్ రెడ్డి, జేవీఒ ఆనంద, పశుసంవర్థక సహాయకులు వాసుదేవరెడ్డి, రాజ్కుమార్, కృ ష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

సారా స్వాధీనం, ఒకరి అరెస్టు

విశాలాంధ్ర-కలకడ : మండలంలోని దిగువతాండా సమీపంలో పోలీసులు బి.చంద్రశేఖర్ నాయక్ అనే వ్యక్తిని అదు పులోకి తీసుకుని అతని నుంచి 20లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ సీటీ స్వామి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బుధవారం తాండా పంచాయతీ దిగువతాండకు చెందిన రామచంద్ర నాయక్ కుమారుడు బి.చంద్రశేఖర్ నాయక్ గుర్రం కొండ మండలం సరిమడుగు మార్గంలో సారా తరలిస్తున్నట్లు సమాచారం అం దింది. దీంతో ఎస్ఐ తన సిబ్బంది రమేష్, ఖలీల్, శ్రీనివాసులు, సునీల్ కుమార్, అశోక్తో కలిసి దాడి చేశారు. చంద్రశేఖర్ నాయక్ వద్ద నుంచి 20లీటర్లు సారాను సీజ్ చేశారు. కేసునమోదు చేసి నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆర్థిక అభివృద్ధి సాధించాలి

విశాలాంధ్ర-తంబళ్లపల్లె: వైఎస్సార్ క్రాంతి పథం మహిళా సంఘాలు ఆర్థిక అభివృద్ధి సాధించి తమ జీవన ప్రమాణాలు పెంచుకోవాలని ఏరియా కోఆర్డినేటర్ గంగాధర్ కోరారు. గురువారం స్త్రీశక్తి భవన్లో మండల సమాఖ్య సమావేశం జరిగింది. ఎంఎస్ పరిధిలోని మహిళా సంఘాల పనితీరు, పొదుపులు, బ్యాంకు రుణాలు తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో సీసీలు భవానిశంకర్, సుబ్బరామ్, రమణ, మండల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి గడప ఆర్థికంగా అభివృద్ధి చెందాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ములకలచెరువు : ప్రతి గడప ఆర్థికంగా అభివృద్ధి చెందేలా వైఎస్సార్సీపీ ప్రభుత్వం అడుగులు వేస్తోందని, అర్హత ఉంటే ఇంటికే సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని దేవుల చెరువులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరును ఎమ్మెల్యే స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి సంక్షేమపాలన దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేసి పాలన అందిస్తున్నామని అన్నారు. పేదలు ఉన్నత చదువులు చదువుకోవాలని పేర్కొన్నారు.

పొట్టి శ్రీరాములకు ఘన నివాళి

విశాలాంధ్ర- మదనపల్లి : స్థానిక గ్రంధాలయం నందు పొట్టి శ్రీరాములు గారి వర్థంతిని ఘనంగా నిర్వహించుట జరిగినది. గ్రంధాలయ అధికారి ఆర్. వసంత కుమారి వారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత శ్రీ టి.ఎస్. ఎ. కృష్ణమూర్తి గారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు గారి సత్యాగ్రహ ఉద్యమ స్ఫూర్తిని గురించి మరియు వారి జీవిత విశేషాలను వివరించుట జరిగినది. రిటైర్ టీచర్ రెడ్డప్ప గారు సత్యాగ్రహ ఉద్యమ గురించి మాట్లాడుట జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సిబ్బంది మరియు పాఠకులు పాల్గొన్నారు.

మామిడిలో తెగుళ్లను నివారించండి

విశాలాంధ్ర -గుర్రంకొండ: మామిడి లో ఏర్పడుతున్న తేనెమంచు తెగులను అరికట్టే విధంగా రైతులు ముందు జాగ్రత్త పడ్డారని బుధవారం హార్టికల్చర్ అధికారి లక్ష్మీ ప్రసన్న రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూత వచ్చినప్పుడు తేనె మంచు కీటక సంబరాలు వెంటాడుతాయని వాటిని నిర్మూలించుటకు సల్ఫర్ ఇమాడ చెట్లను వేడి ఏమి నిచ్చే పిచికారి మందులను వాడాలని తెలిపారు అలాగే చెట్లు పాదులలో పిచ్చి ముక్కలను తొలగించి శుభ్రపరచు కోవాలని రైతులకు సూచించారు తేమశాతాన్ని తగ్గించే విధంగా జాగ్రత్త పడాలని ఆమె కోరారు ఈ కార్యక్రమం లో సచివాల సిబ్బంది శిరీష రైతులు పాల్గొన్నారు

మైనార్టీలను చదువుకు దూరం చేస్తున్న బిజెపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : బిజెపి తీసుకుంటున్న అనా లోచిత నిర్ణయాల వల న ముస్లిం మైనార్టీ పేద విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని స్టేట్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెక్రటరీ షేక్ సాజిద్ భాష పేర్కొన్నారు. గురువారం పాత్రికే యులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ముస్లింలలో అక్షరాస్యత తగ్గించడా నికి బిజెపి కుట్ర చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబ్దుల్ కలాం ఆజాద్ పేరుతో చాలాకాలంగా పేద మైనార్టీ విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ప్రవేశపెట్టిన స్కాలర్షిప్లు కేంద్రమంత్రి స్మృతి ఇరానీ రద్దు చేయడం దారుణమని విమర్శించారు.స్కాలర్షిప్ రద్దు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మైనార్టీ విద్యార్థుల స్కాలర్షిప్ రద్దు విషయంలో తెలుగుదేశం పార్టీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలు పరోక్షంగా మద్దతు తెలుపుతున్నారన్నారు. దేశంలోని మైనార్టీలను అభివృద్ధి చెందకుండా బిజెపి కుట్ర చేస్తుందని విమర్శనాస్త్రాలు సంధించారు. మైనార్టీలు సమన్వయంతో స్పందించకుంటే ముస్లిం మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి పోతుందని ఆవేద వ్యక్తం చేశారు.

మిట్స్‌లో అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కురబలకోట: మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఏ.పీ.ఎస్.సి. హెచ్. సి. స్టార్ట్ అప్ ప్రోగ్రామ్స్ మరియు ఏం.ఎస్.ఏం.ఈ స్కీమ్స్ పై అవగాహన సదస్సు ను ఏర్పాటు చేసినారు. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ మరియు ఈ.డి.సి సెల్ వారు సంయుక్తముగా విద్యార్థులకు ఈ అవగహన సదస్సు ను ఏర్పాటు చేసారు. కార్యక్రమం కు ముఖ్య అతిధిగా డాక్టర్ ప్రేమ్ నోలెస్, అసిస్టెంట్ ప్రొఫెసర్, మేనేజ్మెంట్ స్టడీస్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పోటీ ప్రపంచం లో ఒక్క ఉద్యోగం మీదనే విద్యార్థులు ఆధారపడకుండా నూతన పరిశ్రమల ఏర్పాటుకు కావల సిన అంశాలపై ద్రుష్టి పెట్టాలని అన్నారు. నూతన పరిశ్రమల ఏర్పాటుకు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం రుణాలను కూడా అందిస్తోందన్నారు. వీటి పై ప్రతి ఒక్కరు అవగహన పెంచుకోవాలని అన్నారు. ప్రధాన మంత్రి ముద్రా యోజన, మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ప్రైజెస్ కోసం క్రెడిట్ గ్యారెంటీ ట్రస్ట్ ఫండ్, జెడ్ సర్టిఫికేట్ స్కీమ్ కింద %మీవీజు%లకు లోన్ అసిస్టెన్స్, టెక్నాలజీ అప్గ్రేడేషన్ కోసం లోన్ లింక్డ్ క్యాపిటల్ గ్రాంట్ వంటి కేంద్ర ప్రభుత్వ క్రెడిట్ పథకాల కింద చిన్న వ్యాపారాలను ప్రారంభించేవారు సులువుగా లోన్స్ పొందవచ్చు అని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి కూడా పరిశ్రమల ఏర్పాట్లకు నూతన టెక్నాలజీ లను ఏ విధంగా ఉపయోగించు కొవాలో తెలిపారు. విద్యార్థులు ఇంకొకరికి ఉద్యోగము ఇచ్చేలా ఎదగాలన్నారు.

విద్యార్థి దశ నుండే విద్యుత్‌ను పొదుపు చేయాలి

విశాలాంధ్ర -వాల్మీకిపురం: స్థానిక వాయల్పాడు పి.వి.సి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో నేషనల్ గ్రీన్ కోర్, ఎకో క్లబ్, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పర్యావర ణం కోసం జీవనశైలి కార్యక్రమం, జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలులి నిర్వహిం చారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ పి.శ్రీనివాసులు మాట్లాడుతు విద్యార్థి దశ నుండే ఇంధన శక్తి వనరులను పొదుపు చేయటం అలవరుచుకోవాలి అని, విద్యుత్ని ఆదా చేయటం వల్ల పర్యావరణాన్ని రక్షించి, భావితరాలకు కూడా విద్యుత్ని అందిం చాలని అన్నారు. అనంతరం విద్యుత్ పొదుపు పై నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.మ్. అమర్నాథరెడ్డి, ఎస్.జి.సి. గ్రీన్ టీచర్ రవీంద్రరెడ్డి, శంకర, రసూల్ బావాజీ, వెంకటేశ్వర రెడ్డి, కల్పలత, వసుమతి, భాస్కర్ నాయక్, పురుషోత్తం, నాగరాజ, నాగేశ్వర, చంద్రశేఖర్, శేఖర్ రెడ్డి, దూర్వాసులు నాయుడు, ఖదీర్, మధుబాబు, విద్యుత్ శాఖ ఏ.ఈ. జాకిర్ హుస్సేన్, ఏ.ఎల్.ఎమ్ నరసింహారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసీపీని సాగనంపుదాం: టీడీపీ

విశాలాంధ్ర-పీలేరు: ప్రజా వ్యతిరేక విధానా లను అవలంబిస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపడానికి సిద్ధం కావాలని రాజంపేట పార్లమెంటరీ కార్యవర్గ నిర్వాహక కార్యదర్శి కుప్పం రవిచంద్ర రెడ్డి పిలుపు ఇచ్చారు.పీలేరు నియోజకవర్గం కె.వి పల్లెలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని ఆయన ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. వైకాపా వైఫల్యాలను కరపత్రాలను కూడా పంపిణీ చేశారు. రానున్న ఎన్నికలలో పీలేరు నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగరాలని తమ నాయకుడు, జనం మెచ్చిన నేత, మంచి మనిషి,టిడిపి నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని ఆధ్యాత్మిక మెజార్టీతో గెలిపించుకునేందుకు టిడిపి నేతలు, నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ఇప్పటినుంచే ప్రచారాన్ని మొదలు పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎర్రం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూరికార్డుల్లోని వివరాలపై సమగ్ర పరిశీలన చేయాలి : తాహశీల్దారు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలోని భూములకు సంబంధించిన భూ రికార్డుల్లోని వివరాలపై సమగ్ర పరిశీలన చేయాలని తాహశీల్దారు బి.రామమోహన్ పెర్కొన్నారు. గురువారం ఉదయం తాహశీల్దారు ఆధ్వర్యంలో తాహశీల్దారు కార్యాలయంలో భూముల రికార్డుల స్వచ్ఛీకరణపై జరిగిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పని చేయాలన్నారు.రీసర్వేకి వెళ్లె ముందు రైతుల యెక్క వివరాలు భూ రికార్డుల్లో సరిగా ఉన్నాయో లేదో సమ గ్రంగా అధ్యయనం చేయాలన్నారు. రికార్డులు పరిశీలించడానికి 5 మందితో ఒక టీం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ టీంలో గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, వ్యవసాయ అసిస్టెంట్, డిజటల్ అసిస్టెంట్ సభ్యులుగా ఉంటారన్నారు. రెగ్యులర్ సర్వేకు ముందు భూముల రికార్డుల స్వచ్ఛీకరణ పై సమగ్ర పరిశీలన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దారు డి.అమరేశ్వరి, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు మానస, హేమంత్, సర్వేయర్ సుదర్శన్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, విఆర్ఓలు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో కార్పొరేట్ తరహా వైద్యం అందించండి..డీసీహెచ్ఎస్

విశాలాంధ్ర-మదనపల్లె: జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగులకు కార్పోరేట్ తరహా వైద్యం అం దించాలని డీసీహెచ్ ఎస్ డా. చంద్రశేఖర్ తెలిపారు. గురువారం డిసిహెచ్ ఎస్ మదన పల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రిని తనిఖీచేశారు. ఆసుపత్రిలోని వార్డుల్లో పర్యటించి రోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈనెల 16, 17 తేదీల్లో జరగనున్న క్యాన్సర్ శిక్షణా శిబిరానికి సంబంధించిన ఏర్పాట్లు పరిశీలించి శిక్షణా కార్యక్రమంలో సిబ్బంది అన్ని విషయాలు. క్షుణ్ణంగా తెలుసుకోవాలని సూచించారు. అలాగే ఆసుపత్రిలో వార్డుల్లో ఎంతమంది రోగు లు ఉన్నారు. ఎంతమంది ఆరోగ్యశ్రీ కింద చికిత్సలు పొందుతున్నారో పరిశీలిం చారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ఆసుపత్రికి వచ్చే రోగులకు సత్వర వైద్యసేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆంజనేయులు, ఆర్ఎంఓ డాక్టర్ దివాకర్, నర్సింగ్ సూపరింటెండెంట్ నాగశ్రీ, ఏఓ ఫణితో పాటు పలువురు సిబ్బంది ఉన్నారు.

గణితం టాలెంట్ టెస్ట్

విశాలాంధ్ర-చిట్వేలి : మం డలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో గణిత ఉపా ధ్యా యడుగా పని చేస్తున్న ఏబి.ఎన్ ప్రసాద్ తన కుమారుడు సాయితేజ జ్ఞాపకార్థం స్థానిక బాలికల పాఠశాల నందు మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాల లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థునీ విద్యార్థులకు గణితంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల గణిత శాస్త్రము లో సామర్థ్యం ఎలా ఉంది వారికి గణితం మీద ఉన్న ప్రావీణ్యం ఎలా ఉందో వెలికితీసేందుకు ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహించామని వీరికి ఈ నెల 22వ తేదీ గణిత మాంత్రికుడు గణిత శాస్త్రవేత్త డాక్టర్ రామానుజం జయంతి సందర్భంగా బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలేషా, సతీష్, బాల సుబ్రమణ్యం, బాషా, శారదా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ లేఔట్లను అరికట్టండి: సీపీఐ

విశాలాంధ్ర-గాలివీడు: అక్రమ లేఔట్లను అరికట్టా లని సీపీఐ మండల కార్యదర్శి నచ్చు భాస్కర్ డిమాండ్ చేశారు.గురువారం మండలంలోని గోరాన్ చెరువు గ్రామ పంచాయతీలోని కరిమిరెడ్డిగారిపల్లె గ్యాస్ గోడౌన్ వద్ద అక్రమంగా ఏర్పాటు చేసిన అక్రమ లేఔట్లను సీపీఐ బృందంతో కలసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు గాలికొదిలి వ్యవసాయ భూము లను వ్యవసాయేతర భూములు గా కన్వర్షన్ చెయ్యకుండా, ఆర్డీఓ నుండి ఎన్ఓసీ తెచ్చు కోకుండా, ఇష్టారాజ్యంగా వెం చర్లు ఏర్పాట్లు చేస్తున్నారని ఆరోపిం చారు. రెవెన్యూ, ఇరిగేషన్ ,వ్యవసాయ శాఖలతో పాటు పలు శాఖల అధికారులు కూడా పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే జిల్లాస్థాయి అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల ని డిమాండ్ చేశారు.

డాక్యుమెంటు పోయినది

ఒరిజినల్ ల్యాండ్ డాక్యుమెంటు నెం1134 ముత్యాల పెంచలయ్య, తండ్రి నరసయ్య, కొండారెడ్డి పోడు గ్రామం, విపిఆర్ కండ్రిక పోస్టు, రైల్వేకోడూరు మండలం, అన్నమయ్య జిల్లాకి చెందిన వీరి ల్యాండ్ డాక్యుమెంట్ రైల్వేకోడూరులో బైక్‌లో వెళు తుండగా టోల్‌గేట్ ప్రాంతంలో పోయినది. దొరికిన వారు తెలుపుగలరు.

సెల్: 9000277886

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

విశాలాంధ్ర - రాజంపేట: ఆంధ్రుల ఆశయ సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని ఆర్యవైశ్య సంఘం అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాజంపేట అధ్యక్షులు తుమ్మలపెంట వేణు గోపాల్, కమిటీ సభ్యులు కంభం జితేంద్ర, తుమ్మలపెంట సుబ్బారావు, దొనిపర్తి సాయి క్రిష్ణ కాంత్, పచ్చిపులుసు కళ్యాణ్ చక్రవర్తి, బొగ్గరపు రాజేష్ అన్నారు. గురువారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాములు ఒక భారతీయ స్వాతంత్ర సమర యోధుడు, విప్లవకారుడు, ఆంధ్రుల ఆశయ సాధన కోసం త్యాగానికి ఆంధ్ర ప్రాంతంలో అమరజీవిగా గౌరవించబడ్డారన్నారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక రాష్ట్రంగా ఉండటానికి 56 రోజులు నిరాహార దీక్ష చేసిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టైక్వాండో పోటీలలో సత్తా చాటిన విద్యార్థులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : యోగి వేమన విశ్వ విద్యాలయంలో జరిగిన టైక్వాండో పోటీలలో శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి 54 కేజీల విభాగంలో టీ యోగేంద్ర గోల్డ్ మెడల్, 58 కేజీల విభాగంలో కె హరిబాబు బ్రాంచి మెడల్ సాధించి సత్తా చాటారు. శ్రీ సాయి డిగ్రీ కళాశాల ప్రతిష్ఠను ఇనుమడింపచేసి మంచి గుర్తింపు తీసుకు వచ్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో పంజాబ్‌లో జరిగే టైక్వాండో పోటీలకు అర్హత సాధించారని కొనియాడారు. ఫిజికల్ డైరెక్టర్ కోచ్ మాష్టర్ మౌల, అధ్యాపకుల బృందం తదితరులు విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించి అభినందించారు.

మహిళకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-చిట్వేలి : మండల పరిధిలోని కె బుడుగుంటపల్లికు చెందిన తిరుపతి వాణి అనే నిరు పేద కుటుంబా నికి చెందిన మహిళ ఇటీవల అనారోగ్యంతో ఉండడంతో, పరిస్థితిని గమనించిన కువైట్ ఇండియన్ వడ్డీ రాజుల సేవాసమితి ద్వారా 32వేల నగదు ఆరోగ్య అవసరాల నిమిత్తం తురక వెంకటసుబ్బయ్య, బత్తల చంద్రమౌళి మరియు లక్ష్మయ్య ల ఆధ్వర్యం లో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో, అనారోగ్యంతో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం చేయ డం అదృష్టంగా భావిస్తున్నామని వారు అన్నారు. కార్యక్రమంలో కువైట్ ఎన్నారై గజ్జల వారి పల్లి సర్పంచ్ కోటకొండ గోపి, యామల సిద్దేశ్వర్, సూర్య ప్రకాష్, బత్తల సుబ్రహ్మణ్యం, బీసీ విజిలెన్స్ మానిట రింగ్ కమిటీ సభ్యులు మల్లెబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అమరజీవికి ఘన నివాళి

విశాలాంధ్ర-పీలేరు: వాసవి క్లబ్ గ్రేటర్ ఆధ్వ ర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి జరిగింది. అలాగే పీలేరు వాసవి క్లబ్ గ్రేటర్ మరియు వాసవి కపుల్స్ వారి ఆధ్వర్యంలో ఆ మహనీయుని విగ్రహమునకు పూలమాలవేసి స్మరించుకొని మరియు అన్నదాన కార్యక్రమం కూడా చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గ్రేటర్ ప్రెసిడెంట్ పామిడి జయచంద్ర, సెక్రటరీ అరవింద్, ట్రెజరర్ శివ , వాసవి కపుల్స్ ప్రెసిడెంట్ గ్రందే నరసింహులు, సెక్రటరీ చంగయ్య , ట్రెజరర్ మురళి, క్యాబినెట్ సెక్రటరీ సురేష్ బాబు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పామిడి నాగరాజా మరియు సభ్యులు పాల్గొన్నారు.

పీలేరు లో డబ్ల్యుహెచ్ఓ.బృందం

విశాలాంధ్ర-పీలేరు: ప్రజారోగ్య శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వ్యాధినిరోదక టీకాల కార్యక్రమ పనితీరును ప్రపంచ ఆరోగ్య సంస్థ బృందం డాక్టర్ వస్సేన్ పీలేరు మరియు పరిసర గ్రామీణ ప్రాంతాల్ని పరిశీలించింది.గురువారం తలుపుల మరియు రేగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల గ్రామీణ మరియు పీలేరు పట్టణ ప్రాంతాల్లో అప్పుడే పుట్టిన శిశువుల నుండి ఐదు సంవత్సరాల వయస్సు పిల్లలకు శిశువులకు సోకే అంటు వ్యాధులు, నిర్మూలనకు ఆదిలోనే అడ్డుకట్ట వేయాలనే సదుద్దేశ్యముతో నిర్వహిస్తున్న వ్యాధినిరోదక టీకాలు , నిర్వహిస్తున్న విధానము ,రికార్డుల నిర్వహణ, సంబంధిత వివరాలు యాప్ లో నమోదు, శిశు వుల తల్లిదండ్రులకు కార్యక్రమాల పై గల అవగాహన,వివిధ విభాగల తో గల సమన్వయం,మొదలగు అంశాలపై ఇంటింటికి తిరిగి కార్యక్ర మం తీరుతెన్నులు గూర్చి ,అమలవుతున్న విధాలగూర్చి అడిగి తెలుసు కున్నారు.ఈ టీకాలతో నిర్మూలించగలిగే వ్యాధులతో నే ఒకప్పుడు శిశుమరణాలు ఎక్కువ జరిగేవని,నేడు మెరుగైన కార్యక్రమం అమలు తీరుతో ఆ పరిస్థితి లేదని కావున ప్రతి బిడ్డకి నిర్దేశించిన సమయానికి టీకాలు వేయించాలని తల్లి తండ్రులుకు డాక్టర్ వస్సేన్ హితవు పలికారు.ఆరోగ్య సిబ్బందికి కార్యక్రమం అమలు తీరుపై పలు సూచన సలహాలిచ్చారు. కార్యక్ర మంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, ఏ.యన్.యం. భార్గవి,వసుందర ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర - రామసముద్రం : అమర జీవి పొట్టి శ్రీరాములు వర్ధం తిని పురస్కరించుకుని గురువారం వాసవి వనిత క్లబ్ మరియు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో రామసముద్రంలోని మోడ్రన్ పాఠశాల నందు విద్యార్థులకు విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు.ఇందులో భాగంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు,' ఎన్నులు,పెన్సిల్స్ మరియు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు విమల మాట్లాడుతూ తెలుగు మాట్లాడే వారి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉష,వాసవి వనిత క్లబ్ ట్రెజరర్ రజిత,ఉపాధ్యక్షురాలు పూర్ణిమ మరియు వనిత క్లబ్ అధ్యక్షురాలు అనిత,నాగేంద్ర మరియు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

బస్సులు లేక విద్యార్థుల ఇక్కట్లు

విశాలాంధ్ర- కెవి.పల్లి: అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం మారుమూల మండలమైన కె.విపల్లె మండలంలో పీలేరు ఆర్టీసీ డిపో వారు కేటాయించిన నిర్ణీత సమయాలలో బస్సులు లేక విద్యార్థిని, విద్యార్థులు ఇక్కట్లో పడుతున్నారు.కె.వి పల్లి మండలంలోని గర్నిమిట్ట,మారెళ్ళలకు చెందిన ఉన్నత పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థిని విద్యార్థులు కెవిపల్లి మండలంలోని ఆయా గ్రామీణ ప్రాంతాల నుండి విద్యార్థిని విద్యార్థులు పాఠశాలకు వస్తున్నారు. అయితే ఈ సందర్భంలో పీలేరు ఆర్టీసీ డిపో వారు ఉదయం నిర్ణీత సమయానికి పాఠశాలకు వెళ్లేందుకు ఒక సర్వీస్ ను కేటాయించడం జరిగింది.తరువాత సాయంత్రం పాఠశాల వదిలినప్పుడు ఉన్న సర్వీసును ఎత్తివేయడంతో విద్యార్థిని విద్యార్థులు రాత్రి 7:30 గంటల వరకు వేచి ఉండాల్సిన దుస్థితి ఏర్పడుతున్నది. పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు బస్సు కోసం పడిగాపులు కావలసి వస్తుంది. ఈ తరుణంలో విద్యార్థులు ఆటో గాని లేదా తమ తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాల్లో గాని వస్తే తప్ప వారు ఇండ్లకు పోకుండా అక్కడే పడిగాపులు ఉండడంతో ఆకతాయిల యొక్క వేధింపులు కూడా ఎక్కువగా ఉన్నాయని విద్యార్థినిలు వాపోతున్నారు. మరి రాత్రి 7 గంటలకు వచ్చిన సర్వీసు బస్సులో గ్రామాలలో వెళ్లిన వెంటనే అక్కడ జరగరాని సంఘటనలు జరిగిన, లేదా మందుబాబులు ఉన్న బాధ్యతలు ఎవరు వహిస్తారని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సాయంత్రం పూట విద్యార్థిని విద్యార్థుల కోసం ఇంతకుముందు కేటాయించిన నిర్ణీత సమయానికి బస్సు సర్వీసును కొనసాగించాలని పలువురు తల్లిదండ్రులతో పాటు విద్యార్థిని,విద్యార్థులు కూడా పీలేరు డిపో మేనేజర్ కు ఫిర్యాదు చేశారు.

డిపో మేనేజర్ వివరణ

ఈ విషయంగా పీలేరు డిపో మేనేజర్ బండ్ల కుమార్ కు విశాలాంధ్ర వివరణ కోరగా విద్యార్థిని, విద్యార్థులు తమకు ఫిర్యాదు చేశారని ఇంతకుముందు కేటాయించిన నిర్ణీత సమయానికే బస్సు సర్వీసులు కేటాయిస్తున్నామని, సోమవారం నుండి ఈ సర్వీస్ యధావిధిగా కొనసాగుతుందని ఈ విషయాన్ని విద్యార్థిని తల్లిదండ్రులు విద్యార్థులు గమనించాలని తెలిపారు.

అమరజీవి పొట్టిశ్రీరాములు
త్యాగం చిరస్మరణీయం

విశాలాంధ్ర -రాజంపేట: అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సనిశెట్టి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి పాల్గొన్నారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి కోసం, పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేసి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని కొనియాడారు. అప్పటివరకు మద్రాసీలుగా పిలవబడ్డ తెలుగువారికి ఒక ప్రత్యేక రాష్ట్రాన్ని, తద్వారా తెలుగు జాతికి ఒక గుర్తింపును తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సుమారు 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి, మొక్కవోని పోరాటపటిమతో, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని చెప్పారు. దురదృష్టవశాత్తూ ఆయన దీక్షలోనే తన అమూల్యమైన ప్రాణాలను విడిచిపెట్టినప్పటికీ, తెలుగుజాతి ఉన్నంతవరకు ఆయన ఖ్యాతి నిలిచిఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, మునాఫ్ మున్సిపల్ కౌన్సిలర్లు పెంచలయ్య నాయుడు, నృముతుల్ల, లక్ష్మి నారాయణ, చిత్తానంద్ గౌడ్, జెడ్పీటీసీ దాసరి పెంచలయ్య, ఆర్య వైశ్య నాయకులు పాల్గొన్నారు.

చిరుతపులి సంచారం.. గ్రామ ప్రజల భయాందోళన

బోనులను పెట్టి వాటిని బంధించవలసిందిగా వేడుకున్నారు.

విశాలాంధ్ర-కె.వి. పల్లి : కె.వి పల్లి మండలం, సొరకాయల పేట గ్రామం, బిల్లులు వారి పల్లి పాలెం అడివి ప్రాంతం వద్ద చిరుత పులి సంచరిస్తున్నట్లు కొద్దిరోజులు క్రితం గమనించారు. అయితే గురువారం గొర్రెలు, మేకలు మేపడానికి వెళ్ళిన కొంతమందికి చిరుత పులి కనిపించడంతో ప్రజలు ఒక్కసారిగా అవాక్కయ్యారు. ఈ విషయాన్ని అటవీ శాఖ సిబ్బందికి మరియు పోలీస్ సిబ్బందికి తెలియచేశారు.సుమారు ఈ అడవి ప్రాంతంలో నివసిస్తున్న 60 కుటుంబాలు గొర్రెలు పెంపకం మరియు మేకలు పెంపకంపై జీవనం సాగిస్తున్నారు.అయితే సుమారు ఇప్పటికే 100 కు పైగా గొర్రెలను, మేకలను చిరుత పులి బలి తీసుకుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.తమ కళ్ళముందరే ఇంతకు మునుపు గొర్రెలను చిరుత పులి తీసుకుపోవడం గమనించిన ఏమి చేయలేకపోవడం తమవంతైందని గ్రామస్తులు తెలిపారు. అడవి శాఖ సిబ్బంది తమ ఆవేదనని అర్థం చేసుకుని

గృహనిర్మాణాలు గడువులోపు పూర్తిచేయాలి: ఏఇ

విశాలాంధ్ర-కెవిపల్లి:మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టంగా గృహ నిర్మాణాలు, పథకం అమలు చేస్తోంది. జిల్లా కలెక్టర్ రాష్ట్రంలోనే అన్నమయ్య జిల్లాను ఈ పథకంలో ముందుండాలనే సంకల్పంతో వున్నందున మండల హౌసింగ్ అధికారి వివరిస్తూ మొత్తం1040ఇండ్లు, అందులోపూర్తి అయినవి149, పునాదులు కట్టినవి173, మోల్డింగ్ వేసినవి188,గోడలుకట్టినవి243,ఇంకనూమొదులుకానివి117 వున్నాయని,, పూర్తి కాని వాటిని వెంటనే పూర్తి చేయాలని ఏఇ సూచించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనుకొన్నలక్ష్యానికి మండలంలోని లబ్దిదారులు పూర్తిచేయాలన్నారు.

అభివృద్ధి నిరోధకుడు రాయవరం సర్పంచ్

- ఎంపీ నిధులతో పైప్ లైన్ వేయిస్తుంటే అడ్డుకుంటున్న సర్పంచ్
- కలెక్టర్ ఉత్తర్వులు బేఖాతర్
- కలెక్టర్‌కు మా గ్రామంతో సంబంధం ఏముందంటున్న సర్పంచ్

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమ య్య జిల్లా సుండుపల్లి మండలంలోని రాయవరం గ్రామ పంచాయతీలో రాయవరం సర్పంచ్ షరీఫ్ అభివృద్ధి నిరోధకుడిగా మారారనీ వైస్ ఎంపీపీ కదిరిచేని రెడ్డమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీ నిధులతో రాయవరం కస్పాలో గత కొన్ని సంవత్సరాలుగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతుంటే వైస్ ఎంపీపీ రెడ్డమ్మ, ఎంపీ నిధులతో పైప్ లైన్ వేయడం సర్పంచ్ జీర్ణించుకోకపోవడం హాస్యస్పదం. బుధవారం మండల తాసిల్దార్ మెహబూబ్ చాంద్, మండల అభివృద్ధి అధికారి రామచంద్ర వెళ్లి కలెక్టర్ ఆదేశాలు పైప్ లైన్ వేయాలని చెప్పినా సర్పంచ్ అడ్డుకోవడంతో వెనుతిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వింత పోకడలతో సర్పంచ్ ధోరణిని ప్రజలు ఖండిస్తున్న అధికారం ఉంది కదా అని విర్రవీగడం ఏమిటని గ్రామస్తులు ప్రజాప్రతిని చెబుతున్నారు. స్వయంగా జిల్లా సర్వోన్నత అధికారి కలెక్టరుకు వినతిపత్రం ద్వారా తెలిపామన్నారు. కలెక్టర్ ఆదేశించిన పనులను చేయనివ్వకుండా అడ్డుకోవడం ఏమిటని వైసీపీ మండల కన్వీనర్ యర్రపురెడ్డి ఆనంద్ రెడ్డి గురువారం ఖండించారు. కలెక్టర్ చెప్పినా కూడా అధికారులు ఒక చిన్న పనిని చేయకపోవడం ఏమిటో అర్థం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక గ్రామంలో కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్ కావడం ఏమిటో అర్థం కావడం లేదని వాపోయారు.

ఆడ బిడ్డల ప్రగతికి సుకన్య సమృద్ధి యోజన సువర్ణ అవకాశం

- తపాలా శాఖ ఉమ్మడి జిల్లాల సూపరింటెండెంట్ గౌస్ అజాం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆడ బిడ్డల ప్రగతికి సుకన్య సమృద్ధి యోజన పథకం సువర్ణ అవకాశం అని తపాలా శాఖ ఉమ్మడి జిల్లాల సూపరింటెండెంట్ గౌస్ అజాం అన్నారు. రాయచోటి డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ సుబ్బరాయుడు సుకన్య సమృద్ధి యోజన పథకం యొక్క ప్రయోజనాలను రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి కి తపాలా శాఖ ఉమ్మడి జిల్లాల సూపరింటెండెంట్ గౌస్ అజాం వివరించినట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆడ పిల్లల భద్రత భవిష్యత్తు అవసరాల నిమిత్తం కేంద్ర ప్రభుత్వం 2015 లో సుకన్య సమృద్ధి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారన్నారు.ఒక ఏపీలోనే ఇప్పటి వరకు సుమారు 13 లక్షల మంది అర్హులైన ఆడబిడ్డలు పోస్టల్ డిపార్ట్ మెంట్ ద్వారా వివిధ తపాలా శాఖ కార్యాలయాలలో సుకన్య సమృద్ధి యోజన పథకం ఖాతాలను ప్రారంభించారన్నారు.మన ఏపి రాష్ట్రంలో నున్నటి వంటి ప్రతి ఇంటి ముంగిటకు హర్ ఘర్ సుకన్య పథకం తీసుకువెళ్లేలా వినూత్న కార్యక్రమానికి.శ్రీకారం చుట్టిందన్నారు.ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర రెడ్డి ఆర్థిక సౌజన్యంతో ఆ నియోజకవర్గాన్ని సంపూర్ణ సుకన్య నియోజకవర్గం గా వారు బాధ్యత తీసుకొన్నారన్నారు.వారి స్ఫూర్తితో మిగిలిన ఎమ్మెల్యేలు కూడా సంపూర్ణ సుకన్య నియోజకవర్గాలుగా మార్చి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అత్యున్నత స్థాయిలో నిలిచి తద్వారా మన రాష్ట్ర ప్రభుత్వానికి,ప్రజలకు ఒక విశేషమైన గుర్తింపు తీసుకురావడానికి ఆంధ్రప్రదేశ్ తపాలా శాఖ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిందన్నారు.అందుకు ఏపి ప్రభుత్వం సహాయం కొరకు ఏపి సీఎం జగన్ మోహన్ రెడ్డి కి ఏపి తపాలా శాఖ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ అభినవ్ వాలియా ఒక లేఖ ద్వారా తెలియజేసినట్లు రాయచోటి ఇన్స్పెక్టర్ సుబ్బరాయుడు తెలిపారు.

విలేజ్ క్లినిక్ నూతన భవనం ప్రారంభంలో ఎంఎల్ఏ

విశాలాంధ్ర-రామాపురం : వైద్యరంగంలో సీఎం జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.రామాపురం మండలం కల్పనాయుని చెరువులో విలేజ్ క్లినిక్ నూతన భవనం ప్రారంభంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలతో పాటు గ్రామంలోనే వైద్యసేవలు అందుబాటులో ఉండేలా ప్రతి 2500 జనాభాకు వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ లును ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.ఇందులో బీఎస్సీ నర్సింగ్ అర్హత కలిగిన మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లును నియమించారన్నారు. ఈ క్లినిక్ లో12 రకాల వైద్యసేవలు అందించడంతో పాటు 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు.65 రకాల మందులతో పాటు67 రకాల బేసిక్ మెడికల్ ఎక్విప్ మెంట్ అందుబాటులో ఉంటుందన్నారు.ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇంటివద్దకే నాణ్యమైన వైద్యాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు.

తుపాకీ కాల్పుల్లో నిందితులు అరెస్ట్ - తుపాకీ స్వాధీనం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మండలంలోని కావలి పల్లి పంచాయతీలో ములుగురవాండ్ల పల్లి లో గత నెల 13న జరిగిన ఆర్ బి కె చైర్మన్ మల్లికార్జున పై హత్యా ప్రయత్నం దాడి కేసులో పరారైన నిందితులు నాగరాజ, భీమయ్యలను అరెస్టు చేశామని పీలేరు అర్బన్ సీఐ. మోహన్ రెడ్డి, అర్బన్ ఎస్ ఐ. నరసింహుడు తెలిపారు. వారి వద్ద నుండి హత్యా ప్రయత్నం కోసం ఉపయోగించిన నాటు తుపాకీని స్వాధీనం చేసుకోవాలని తెలిపారు.నిందితుల కోసం తమ సిబ్బంది చే ప్రత్యేక నిఘా ఉంచి, వారిని గాలించి ఇరువురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని తెలిపారు.

వెలిగల్లు బండ మీద పల్లి లో ఇదేం ఖర్మ

విశాలాంధ్ర - పెద్దమండెం: మండలం లో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు.ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు జిట్టా వెంకట రమణ ఆధ్వర్యంలో రెండు పంచాయితీల లో.అన్ని గ్రామాలకు వెళ్లి ప్రతి ఇంటి కి ఇదేం కర్మ రాష్ట్రానికి అని కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పక్ష పార్టీ లకు అధికారుల నుంచి వేధింపులు గురి చేస్తున్నారని విద్యుత్ ఛార్జీలు పెంచడం నిత్యావసర సరుకులు ధరలు పెరిగాయని అది కార పార్టీల అక్రమాలకు అంతు లేకుండా పోయిందన్నారు. అందు కోసం ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం మండలం నిర్వహించి ప్రజలకు నిజాలను తెలియచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో సాంబ కిజర్ నాగమల్ రెడ్డి, సుబ్బ రామ్ రెడ్డి , కాలేశ రామాంజులు, రఫీ, మోహన, రమేష్, ప్రజలు కార్య కర్తలు పాల్గొన్నారు.

స్పందించిన ఆర్టీసీ డిఎం

విశాలాంధ్ర - బి కొత్తకోట : బుధవారం బి.కొత్తకోటలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో నాయనబావి సర్పంచ్ జై రాంరెడ్డి కొత్తకోట మదనపల్లి నడుమ ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించలేదని దీంతో గట్టులోని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు . దీంతో స్పందించిన మదనపల్లి ఆర్టీసీడిఎం వెంకట రమణారెడ్డి గురువారం గట్టుకు వచ్చి సర్పంచులతో చర్చించి ఆర్టిసి బస్సులు సమయానికి వెళ్లే విధంగా అలాగే స్కూలు దగ్గర బస్సు నిలిపే విధంగా చర్యలు తీసుకుంటామని దీంతో విద్యార్థులు గాని ప్రజలు గాని ఎలాంటి సమస్య లేకుండా తీర్చుతామని హామీ ఇచ్చారు. ఆయన వెంట సర్పంచ్ లు జయరాం రెడ్డి, ఉమా లక్ష్మీనారాయణ ఉన్నారు.

బైరెడ్డి సిద్దార్థ రెడ్డిని కలిసిన మైనార్టీ నాయకులు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: యన్ పి కుంట మండలంలో ఓ కార్యక్రమానికికు అతిథిగా విచ్చేసిన రాష్ట్ర స్పోర్ట్స్ అథారటీ (శాప్) చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి ని గురువారం వైసీపీ మైనార్టీ నాయకులు బేపారి మహమ్మద్ ఖాన్ కలిసి గజమాలతో సత్కరిం చారు. ఈ సందర్భంగా సిద్దార్థ రెడ్డితో పలు విషయాలు చర్చించడం జరిగిందని మహమ్మద్ ఖాన్ తెలియ జేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జగనన్న ప్రభుత్వంలో యువకులు క్రీడలలో రాణించే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. క్రీడల పట్ల ఆసక్తి వున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అనేక విధాలుగా తోడ్పాటును అందిస్తుందని అన్నారు. క్రీడలలో రాణించే వారికి తగిన సహకారం కూడా అందివ్వాలని తెలిపారు. అనంతరం పలు అంశాల పట్ల వారు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేపారి మహమ్మద్ ఖాన్ తో పాటు రాయచోటి వైస్ చైర్మన్ ఫయజుర్ రహమాన్,కౌన్సలర్ అన్నా సలీమ్ ,బేపారి జబివుల్ల ఖాన్,కొత్తపల్లి ఇంతియాజ్, ఖదీర్, జిలాన్,జవీద్ ఖాన్,అసద్ ఖాన్‌లతో పాటు బేపరి మహ్మద్ ఖాన్ వారిని గౌరపదంగా కలిశారు..ఈ కార్యక్రమంలో చిన్న,దివాకర్, మన్సూర్,శివ,విష్ణు, తదితరులు పాల్గొ న్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

- ఎక్కడ చూసినా అక్రమాలే
- మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్

విశాలాంధ్ర- బి కొత్తకోట : రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని గద్దెదింపాలని తంబళ్లపల్లి మాజీ ఎమ్మెల్యే శంకర యాదవ్ అన్నారు. ఆయన గురువారం మండలంలోని గట్టులో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా అక్రమాలు భూకబ్జాలు ఇసుక దందాలే తప్ప ఎక్కడ కూడా అభివృద్ధి లేదన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం పరిపాలిస్తుండే టప్పుడు అన్ని వర్గాల ప్రజలు సంతోషంతో ఉండేవారని ఇప్పుడు ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వంతో మనశ్శాంతి కరువైందని అందుకే రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అని బాధపడుతున్నారని రాబోవు ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి అందరూ సమాయత్తమయ్యారని ఆయన పేర్కొన్నారు . అలాగే రాష్ట్రాన్ని అప్పులు కుప్పలుగా మార్చి ప్రజలపై మోయలేని భారం వేస్తున్నారని దీనికి తోడు కరెంటు పన్నుల రూపంలో భారీగా ప్రజల నుండి వసూలు చేయడంతో ప్రజలు ఇంకా కష్టాలు పడుతున్నారని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి పాల్గొన్నారు.

రాజంపేట నియోజకవర్గానికే తలమానికం కేంద్రీయ విద్యాలయం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లాలోని రాజంపేటకు మంజూరు అయిన కేంద్రీయ విద్యాలయం రాజంపేట నియోజకవర్గానికి తలమానికం అని రాజంపేట బీజేపీ పార్లమెంటరీ ఇంచార్జి సాయి లోకేష్ పేర్కొన్నారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ ను కలసి కేంద్రీయ విద్యాలయం నడుస్తున్న బిల్డింగ్ వసతులు, మరుగుదొడ్లు కోసం తాత్కాలికంగా నిధులను మంజూరు చేయాలని కోరారు. 2016లో కేంద్రీయ విద్యాలయం మంజూరు అయినా ప్రజా ప్రతినిధులు ఇప్పటివరకు స్థల సేకరణ చేయకపోవడం దారుణమన్నారు. కేంద్రం 2021 లో పర్మినెంట్ బిల్డింగ్ కోసం 18 కోట్ల 56 లక్షలు మంజూరుచేసిన ఇప్పటి వరకు వాటిని వాడుకోవడంలో ప్రజాప్రతినిధులు విఫలమైనారని అన్నారు.సెప్టెంబర్2022లో రాష్ట్ర ప్రభుత్వం స్థలం చూపియలేదని టెండర్ ప్రక్రియ రద్దు చేస్తున్నట్లు లెటర్ ఇస్తే ఈ నెల10 వ తారికున కలెక్టర్ గారు చొరవతో స్థల పరిశీలన జరిగింది. అదేరోజు కేంద్రీయ విద్యాలయ అధికారులు ఆ స్థలాన్ని అంగీకరించారు ఆ స్థలం కేంద్రీయ విద్యాలయం కు అప్పగించి త్వరితగతిన పనులు ప్రారంభించేలా చూడాలని కలెక్టర్ గారిని కలసి విన్నవించడం జరిగింది. ఆయన వెంట బీజేపీ కార్యకర్తలు, విఆర్టీఎస్ సురేంద్రారెడ్డి పాల్గొన్నారు.

అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగం మరవలేనిది

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగం మరవలేనిదని ప్రముఖ వైద్యులు డాక్టర్ కొనియాడారు. గురువారం పట్టణంలోని సందీప్ హై స్కూల్ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైద్యులు బయారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రం కోసం త్యాగాలు చేసిన పొట్టిశ్రీరాములు వంటి ఎందరో త్యాగధనులను స్మరించుకుంటూ రాష్ట్రాభివృద్ధికి అంకిత భావంతో,నిబద్ధతతో ముందుకెళదామని, అలాగే మనము కూడా చేత అయినంతవరకు మనము పుట్టిన దేశానికి మన వంతుగా మంచి చేసే ప్రయత్నం చేద్దామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లయన్ హరీష్ చంద్ర,లయన్ సుందర్ రాజ్ నాయుడు,నందిని ట్రావెల్స్ నాయక్, స్కూల్ సిబ్బంది టీవీ రమణ,నూర్జహాన్, వెంకట రామి రెడ్డి,ప్రసాద్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

240 మందికి భూహక్కు పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- రామాపురం : మండలంలోని నీలకంఠరావుపేట సచివాలయ పరిధిలో పేద వర్గాలకు చెందిన 240 మందికి శాశ్వత భూమి హక్కు పత్రాలను గురువారం ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన బడుగు పేద వర్గాలకు చెందిన సాగు చేసుకుంటున్న భూములను ఎవరు ఆక్రమించుకోకుండా భూములను రీసర్వే తదనంతరం వారికి శాశ్వతంగా భూమి హక్కు పత్రాలను డిజిటలైజ్డ్ ఇవ్వడం జరుగుతుందని భవిష్యత్తులో ఎలాంటి రెవెన్యూ ఇబ్బందులు రాకుండా ఈ పత్రాలు వారికి ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అధికారులు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇటువంటి భూములలో ఎవరు ఎన్ని చెప్పినా మీరు పేదలకు అన్యాయం చేయకుండా వారి భూములలో వారి సాగు చేసుకుండేలా ఈ పత్రాలు ఉపయోగపడేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ జనార్దన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి జడ్పిటిసి వెంకటరమణ మండల ఉపాధ్యక్షులు రవిశంకర్ రెడ్డి బాబు తాసిల్దార్ సత్యానందం ఎండిఓ హైదరవల్లి సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

- అనీమియా నివారణకు చర్యలు చేపట్టాలి
- అన్నమయ్య కలెక్టర్ గిరీషా పీఎస్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం వెలగపూడి సచి వాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె. ఎస్.జవహర్ రెడ్డి జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాల పురోగతి, రీ సర్వే, స్పందన గ్రీవెన్స్, విఎస్ డబ్ల్యూ ఎస్ సర్వీసెస్, అనీమియా, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, డిఆర్ వో సత్యనారాయణ, డిపిఓ ధనలక్ష్మి, హౌసింగ్ పీడీ శివయ్య, డిఆర్ డిఏ పిడి సత్యనారాయణ, భూముల సర్వే విభాగం సహాయ సంచాలకులు జయరాజ్, తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ... జగనన్న హౌసింగ్ లేఔట్లలో నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు అందరూ ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి లేఔట్ నందు నీరు విద్యుత్తు తప్పక ఉండేటట్లు చూడాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇళ్ల నిర్మాణాలపై దృష్టి పెట్టాలన్నారు. ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరికి 35 వేల రూపాయల రుణం మంజూరు చేయించాలని అధికారులకు తెలిపారు. రీ సర్వే కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయకుండా గడువు లోపల పూర్తి చేసినందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వేకు సంబంధించి అవసరమైన సర్వేయర్లు, సిబ్బంది ఉన్నారని ఇకనుంచి ఈ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలన్నారు. అనీమియా బాధితులు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకునే విధంగా ఐసిడిఎస్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

ఎస్సై ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని డి ఎస్పీకి ఫిర్యాదు

విశాలాంధ్ర -రామసముద్రం: రామసముద్రం ఎస్సై రవీంద్రబాబు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ గురువారం రామ సముద్రంమండలం అరికెల పంచాయతీ ఎల్లంపల్లి గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి సుజాతమ్మ నారాయణరెడ్డి మోహన్ రెడ్డి వెంకటరమణారెడ్డి, హనుమంత రెడ్డి లు మదనపల్లి డి.ఎస్.పి కేశప్పకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన సుజాతమ్మ గ్రామం లో రేకుల షెడ్డు వేసుకుందని తమ గ్రామానికి చెందిన రెడ్డప్ప రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, కాంతమ్మ, భాగ్యమ్మ, రెడ్డమ్మ లు దౌర్జన్యంగా అడ్డుపడి రేకుల షెడ్డు తొలగించేందుకు ప్రయత్నించారని ఈ విషయమై ఎస్సై రవీంద్ర బాబుకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని పేర్కొన్నారు. అంతేకాకుండా గ్రామంలో అలజడులు సృష్టిస్తున్నారని తెలిపారు. డిఎస్పి తమకు న్యాయం చేయాలని కోరారన్నారు. ఈ విషయమై ఎస్సై రవీంద్రబాబును వివరణ కోరగా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాను విధులు నిర్వహించానని తనకు ఎవరిపైన ఎలాంటి కక్ష లేదని తెలిపారు.

ద్విచక్ర వాహనం ఆటో ఢీ- ఇద్దరు మృతి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: చిన్నమండెం మండలంలోని వండాడి గ్రామ పంచాయతీ కడప బెంగళూరు జాతీయ రహదారిపై తూర్పుపల్లి క్రాస్ రోడ్డు వద్ద ద్విచక్ర వాహనం, ఆటో ఢీ కొని ఇద్దరు మృతి చెందినట్లు ఎస్ఐ రమేష్ బాబు తెలిపారు. గురువారం మధ్యాహ్నం 1 గంట సమయం లో గుంటూరు జిల్లా కారుమంచి కి చెందిన బత్తల శ్రీనాథ్ ద్విచక్ర వాహనంలో బెంగళూరు నుండి గుంటూరుకు వస్తుండగా రాయచోటి నుండి చాయి బండకు వస్తున్న ఆటో ఢీకొనడంతో శ్రీనాథ్ వయసు 26 సంవత్సరాలు అక్కడకు అక్కడే మృతి చెందగా ఆటోలో ప్రయాణిస్తున్న చిన్నమండెం మండలం టీ.సాకిబండ గ్రామం కు చెందిన చిలకల రియాజ్ వయసు 27 సంవత్సరాలు, రెడ్డమ్మ గాయాలు కాగా 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు రియాజ్ ను తిరుపతికి తీసుకుపోతుండగా మృతి ఆసుపత్రి వర్గాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జాతీయ స్థాయి కళాఉత్సవ్ పోటీలకు గాలివీడు విద్యార్థి

విశాలాంధ్ర-గాలివీడు : జాతీయ స్థాయి కళాఉత్సవ్ పోటీలకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్న 9వతరగతి విద్యార్థి ఇ.జస్వంత్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బి.రెడ్డన్న తెలిపారు.జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన జస్వంత్ కు ఎస్ సి ఈ ఆర్ టి డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి చేతుల మీదిగా మెమోంటో,సర్టిఫికెట్ ను ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో 3డి విభాగంలో ప్రతిభ కనబర్చిన జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన జస్వంత్ కు ఎస్ సి ఈ ఆర్ టి డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్,మెమోంటోను ప్రధానం చేసి అభినందించారు.

ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన చెక్కు పంపిణీ

విశాలాంధ్ర- రామాపురం : స్థానిక ఎస్బిఐ శాఖలో గురువారం సాయంత్రం మండలంలోని సుద్దమల్ల గ్రామం దిగువ హరిజనవాడ చెందిన సంధ్య కుప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద. ప్రమాదవశాత్తు మంజూరైన భీమ రెండు లక్షలు రూపాయలు చెక్కును ఎస్బిఐ మేనేజరు నాగ సుబ్రహ్మణ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ఏడో తేదీన నల్లగుట్టపల్లి హరిజనవాడకు చెందిన సంధ్య భర్త మల్లెపం సుధాకర్ తన సొంత ఆటోలో రోడ్డు దాటుతుండగా ప్రమాదానికి గురై మృతి చెందాడు. అతని పేరిట పీఎం ఎస్బిఐ కింద ప్రీమియం కట్టడంతో రెండు లక్షల రూపాయలు చెక్కు మంజూరైనట్లు ఆయన తెలిపారు ఆ కుటుంబ సభ్యురాలైన సంధ్య కు చెక్కును అందజేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

టీచ్ టూల్ శిక్షణను పరిశీలించిన ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆంధ్ర ప్రదేశ్ సమగ్ర శిక్ష సహకారంతో ఎస్సీఈఆర్టీ ఆధ్వర్యంలో " బోధనా సాధనాల ఆధారంగా తరగతి గది పరిశీలన" అనే అంశంపై రాయచోటిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని గురువారం మధ్యాహ్నం ప్రపంచ బ్యాంకు టెక్నికల్ ప్రతినిధులు సిద్దేశ్, రాష్ట్ర పరిశీలకులు పాండవుల సాయిరాం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు దేశాలలో తరగతి గదులలో బోధనా కార్యక్రమం ఎలా జరుగుతుందో పరిశోధన చేసి బోధనలో ఉపాధ్యాయులకు సహకారం అందించే ఉద్దేశంతో టీచ్ టూల్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించి ఇప్పటికే 7000 మందికి పైగా ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వీరి ద్వారా 10వేల తరగతి గదులలో ఉపాధ్యాయులు ఎలా బోధిస్తున్నారో ఇప్పటికే పరిశీలించడం జరిగిందన్నారు. తరగతిగది బోధనాభ్యసనలో పరిశీలన అనేది చాలా కీలకమైన అంశం అన్నారు. ప్రధానోపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాల ఆధారంగా తరగతి గదిలో జరిగే బోధనాభ్యసన గురించి నిరంతరం పరిశీలన చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, మాస్టర్ ట్రైనర్స్ మడితాటి నరసింహారెడ్డి, జయచంద్ర, అబ్బవరం హరిబాబు, శంకరయ్య తదితరులు

పాల్గొన్నారు.